ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
03 ఏప్రిల్, 2011

ENTERED

స్నేహ

సంప్రదాయాల సంవత్సరాది

హ్యాపీబర్త్‌డే

(2011 ఏప్రిల్ 3 నుంచి 2011 ఏప్రిల్ 9 వరకు)

వి.ప్రగతి
5సం॥,ఏప్రిల్-2006
దివ్య-గంగరాజు
తిరుపతి

నేహ
1సం॥, ఏప్రిల్-5
దీప్తీస్మిత-సుమన్‌కుమార్‌రెడ్డి
సిడార్‌రాపిడ్స్-అమెరికా



పి.చరణ్ నాగ తేజ
ఏప్రిల్
బేబిశైలజ-శ్రీనివాసరావు
వసంతవాడ-ప॥గో

బి.రాజేష్‌ఖన్నా
ఏప్రిల్-5
లక్ష్మి-యాదగిరిగౌడ్
నస్రూల్లాబాద్-నిజామాబాద్

ఎం.హాస్మిత
3సం॥,ఏప్రిల్-3
కృష్ణవేణి-మల్లేష్
పాలెం-నకిరేకల్

కార్తిక్
ఏప్రిల్-9
సువర్ణ-యాదయ్య
పోల్కంపల్లి-రంగారెడ్డి

భూపేంద్రకుమార్
ఏప్రిల్-8
జి.శిరీష-లక్ష్మయ్య
ఓంశాంతినగర్-కడప

మృదుల
5సం॥,ఏప్రిల్-9
ఉషారాణి-కిరణ్‌కుమార్
ఖమ్మం

జి.యశస్విని
5సం॥,ఏప్రిల్-5
పుష్ప-చంద్రమౌళి
నూతనకల్-నల్లగొండ

జి.తేజస్విని
6సం॥,ఏప్రిల్-4
పుష్ప-చంద్రమౌళి
నూతనకల్-నల్లగొండ

హరివినయ్‌కార్తిక్
ఏప్రిల్-6
శ్రీవిద్య-వినోద్
పోవాయ్-ముంబయ్

రక్ష(స్వీటి)-త్రయ(హని)
ఏప్రిల్
గాయిత్రి-శ్రీనివాసులు
హిందూపురం-అనంతపురం

మనలో మాట



హైటెక్ తాయిలాలు

ఘనత వహించిన గణతంత్రంలో ఇదో వింత! ఎన్నికలు దాటాక ఎందుకూ కొరగాని సామాన్యుడు ఎన్నికల వేళ మాత్రం రారాజు. చూపుకు అందని నాయకులు ఇంటి చుట్టూ ప్రదక్షిణలు, స్తోత్రాలు, వాగ్దానాలు ఒక నాటి మాట. ఈ విషయంలో తమిళనాడు రూటే మొదటి నుండీ సపరేటు. దండలూ దండాలు, కానుకలే కాదు ఇప్పుడు ఓటరు దేవుళ్ల ఫోనుబిల్లులు, కరెంటు బిల్లులు చెల్లించటం; టీవీలూ ఫ్రిజ్జులూ సమకూర్చటం; టిడిహెచ్ కనెక్షన్లు ఉచితంగా అమర్చటం; నేరుగా బ్యాంకు ఖాతాలకు సొమ్ము వేయడం వంటి చెప్పన్న మార్గాలు అనుసరిస్తున్నాయట అక్కడి పార్టీలు.

గత ఎన్నికల్లో ఒక పార్టీవారు టీవీలిస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక ఎంచక్కా ప్రభుత్వ సొమ్ముతో టీవీలిచ్చారు. టీవీ ప్రభుత్వానికి కేబుల్ కనెక్షన్ రాజకీయ నాయకులది. ప్రభుత్వ సొమ్ముతో వ్యాపారం చేసుకోవడం ఎలాగో వారి నుంచే నేర్చుకోవాలి మరి.

ఒకరు టీవీలిస్తామన్నారు. మరొకరు ఆడపిల్ల పెళ్లికి మంగళ సూత్రం చేయిస్తామన్నారు. మరి మీరేమిస్తారని మార్క్సిస్టు పార్టీ అభ్యర్థులను అడిగారట అక్కడ గత ఎన్నికల్లో. టీవీ తెచ్చుకోండి మంగళ సూత్రం తెచ్చుకోండి. పెళ్లికి మేము అక్షింతలు, ఆశీర్వాదాలు తెస్తాం. మాకు ఓటేయండి అని చెప్పారట సిపిఎం అభ్యర్థులు. జీవితాల్నే పేదల కోసం అప్పగించిన పేద అభ్యర్థులు అంతకంటే ఏం చేయగలరు పాపం.

డబ్బుతో గెలిచాం అనుకునేవాళ్లకు ఆ తరువాత డబ్బే సర్వస్వం అవుతుంది. స్వాహా యావే తప్ప- ప్రజాసేవ గుర్తుండదు.

రాజావారిని చూశాంగా. ఒకటా రెండా లక్షా డెబ్బై ఆరు వేల కోట్లు నొక్కేసి ప్రస్తుతం కృష్ణ జన్మస్థానంలో వున్నారు. ఆ పాపంలో భాగం పంచుకొన్నవాళ్లు ఎన్నికల బరిలో వున్నారు. 'మళ్లీ గెలిపించండి. ఇంకెన్ని కోట్లు మింగేస్తామో చూడండి...' లోలోపల అనుకొంటూ కాలికి బలపం కట్టుకొని మరీ తిరుగుతున్నారు .

★

ఈ సంచికలో....

టపా	...	2
తెల్సా	...	5
కవిత్వమ్	...	6
నవ్వుల్ పువ్వుల్	...	7
చిన్నకథ	...	10
కొత్త పుస్తకాలు	...	11
చూద్దామా	...	12
అట్టమీది కథ	...	14
కథ	...	18
వికాసం	...	20
బాలనేస్తాలు	...	22
మాటల కోట	...	24

ఇంకా...

ఈ పేజీ ... 4

అంతా మౌస్ మాయ!



సినిమా కబుర్లు ... 8

జనం గురించి మాట్లాడడమే కమ్యూనిజమైతే... నేను కమ్యూనిస్టునే!

రుచి ... 21

ఉగాది పచ్చడి





ఆహ్లాదాన్నిచ్చే గోవా

'వావ్... గోవా' విషయాలు అలరించాయి. గోవా చరిత్ర, అక్కడి నదులు, రవాణా, ఆహారం, చూడదగిన ప్రదేశాలతోబాటు విజయ నగర రాజులు, ఢిల్లీ సుల్తానుల పాలన... స్వతంత్రం తర్వాతి పరిణామాల వంటి ఎన్నో విషయాలు తెలిశాయి. ఇక్కడి ప్రకృతి దృశ్యాలు యాత్రికులకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి.

నూతి నారాయణరావు,
గడ్డిఅన్నారం.

కదిలించిన 'కంటిపాప'

ముఖచిత్ర కథ 'మరణమే శరణమైతే...' ఆలోచింపజేసేదిగా ఉంది. ఇసుక లడ్డు, పచ్చబొట్టు వంటి విషయాలతో 'తెల్సా' ఆకట్టుకుంది. సర్వేశ్వర శర్మగారి వికాసం ఎన్నో విషయాలపై అవగాహన కల్పిస్తోంది. సమతుల్య ఆహారం తీసుకుంటూ ఎవరికి వారు ఆరోగ్య సూత్రాలను పాటించాలి. 'బాలనేస్తాలు' పేజీలు సదా కాలక్షేపాన్నిస్తున్నాయి. 'విలాసాల ఓడ' చిత్రాలు స్వర్గంలో ఉన్నామా లేక భూమ్మీద ఉన్నామా అనిపిస్తోంది. అందాల ప్రదేశం గోవా విశేషాలు 'చూద్దామా'లో తెలుసుకున్నాం. 'కంటిపాప' కథనం హృదయాన్ని కదిలించింది. 'మనలో మాట' మాకెప్పుడో మీరంతా దినం పెట్టేశారు. మళ్లీ మాకో దినోత్సవమా? సిగ్గు... సిగ్గు అని పిచుక ఘోషిస్తున్నట్లుగా ఉంది. రఘుపతి వెంకయ్య గురించి 'సినిమా కబుర్లు' లో చాలా వివరాలు తెలుసుకున్నాం.

నేమాన సుభాష్‌చంద్రబోస్,
శ్రీకాకుళం.

ఎన్ని అవసరాలు తీరేనో...

రఘుపతి వెంకయ్య గారి పేరుమీద అవార్డులిచ్చి గౌరవించడం బాగుంది. రోగులకు జనరిక్ మందులు చవకగా దొరుకుతుంటే బ్రాండెడ్ మందులెందుకు? వేలకు వేలు డబ్బులు దండగ తప్ప. విలాసాల ఓడ బాగుంది. దాని ఖరీదుతో ఎంత మంది పేదలు ఎన్ని అవసరాలు తీర్చుకోవచ్చో. వేసవి తాపాన్ని తీర్చే చల్లని పానీయాలు తప్పకుండా తీసుకోవాలి.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

మేధావులూ ఆలోచించాలి

హిట్లర్ కాలంలో మెర్సీకిల్లింగ్ దుర్వినియోగమైంది వాస్తవమే. కానీ దీర్ఘ కాల రోగులు అనేక సమస్యలతో నరకయాతన అనుభవిస్తున్నారు. అయితే ఈ అంశంపై చర్చ అవసరం. హిపోక్రటీస్ ప్రతిజ్ఞ అవసరమే. కానీ మేధావులూ ఈ విషయంపై ఆలోచించాలి.

టి. శ్రీరామ్మూర్తి, గాజువాక.

ఆలోచింపజేసే కవితలు

కంటిపాప శీర్షిక ఆకట్టుకుంది. ఇలా కొందరైనా అనాథపిల్లల్ని పెంచుకుంటే పిల్లలకి తల్లిదండ్రులు లేరనే బెంగ వుండదు. అలాగే వాళ్లకీ పిల్లల్ని పెంచుతున్నామన్న సంతోషంతో పాటు మరొకరికి జీవితాన్నిచ్చామన్న తృప్తీ ఉంటుంది. ఈ వారం కవితలన్నీ బాగున్నాయి. వాటిలో వృద్ధ జీవితాలు, ఎప్పటికి మారేను!?కవితలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసేవిగా ఉన్నాయనిపించింది.

విజయ్, గుంటూరు.

టిట్ ఫర్ టాట్

'శేషప్రశ్న' కథ బావుంది. అమ్మాయిలే కరువవుతున్న ఈ



రోజుల్లో దొరికిన మంచి సంబంధాన్ని కాదని అత్యాశకు పోయాడు అప్పారావు. చూసిన ప్రతి అమ్మాయినీ ఏదో కారణం చేత వద్దన్న అతన్ని చివర్లో చూసిన అమ్మాయి ఇంటర్వ్యూలో చాలా బాగా ప్రశ్నించింది. టిట్ ఫర్ టాట్ అంటే ఇదేనేమో!

రవి, అనకాపల్లి.

మంచి వ్యాసం

మనం ఏం తింటున్నాం అంటూ 'వికాసం'లో వివరంగా చెప్పారు. ఏం తినాలో, ఎలాంటివి తింటే ఎలాంటి ఫలితాలు వస్తాయో చెప్పారు. 'అట్టమీది కథ' బాగుంది. చిన్న చిన్న బాధలకే తట్టుకోలేక బలవన్మరణాలకు ప్రయత్నించడం తప్పు. కానీ అరుణా శాన్‌బాగ్‌లా ఏళ్లతరబడి అనారోగ్యంతో బాధపడేవాళ్లకి మెర్సీకిల్లింగ్ వరంలా పనిచేస్తుంది. ★

సూర్య, హైదరాబాద్.





SPEAK ENGLISH FLUENTLY

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న కోర్సు.

తెలుగు తెలిస్తే చాలు...

ఎవరయినా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు

K.V.R. B.Com.,B.L., (Director)

రోజుకు ఒక గంట చాలు...

సులభ సూత్రాలతో ఇంగ్లీష్ నేర్చుకోండి

అనేక సంవత్సరాల కృషితో, విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఈ సులభ సూత్రాలను తయారుచేశాం. ఇంగ్లీష్ నేర్చుకోవటం సులభంగా మార్చేశాం. మీకు తెలుగు తెలిస్తే చాలు... మీరు ఇంట్లో ఉంటూనే చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు.

స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

☞ **ప్రక్కనవున్న కూపన్ పంపండి లేదా ఇంకా ఈజీ:**

CHENNAI:

0-97890 99589

హలో: లేదా మీ అడ్రసుకు కోర్స్ మెటీరియల్ పంపమని **SMS** చేయండి

కోర్సు ఫీజు రూ.1,000/-లు. పై టెలిఫోన్ నెంబరుకు మీ పూర్తి పేరు, ఇంటి నెం, ఊరి పేరు, పిన్‌కోడ్‌లతో వివరంగా మీ అడ్రసును SMS ద్వారా పంపండి. ఒక వారంలో పోస్ట్‌మేన్ కోర్సు ప్యాకెట్ తీసుకొని వస్తాడు. అప్పుడు పోస్ట్‌మేన్‌కు రూ.1,000/-లు చెల్లించి కోర్సు పొందవచ్చును. మీకు ఏమైనా సందేహాలు ఉంటే పై నెంబరుకు ఫోన్‌చేసి తెలుగులోనే మాట్లాడవచ్చు.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

H.O.CHENNAI

KVR INSTITUTE ™

AWARD WINNER

New No.26, Chari Street, T.Nagar, Chennai - 17.

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్ వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు రూ.1000/-లు చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

.... Pin Code: [ ][ ][ ][ ][ ][ ]

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **SURYAPET:** Vinayaka Degree College, Beside Canara Bank. **Cell:** 93913 68484, 92469 65030. ● **KHAMMAM:** Beside: Kaveri Restaurant, WyraRoad, **Cell:** 94409 11478. ● **CHIRALA:** D.No.13/11/10, Polimera Road, M.M.R.Complex, **Cell:** 98488 35625. ● **TANUKU:** D.No.27-8-11, Jeediguntavari Street, **Cell:** 9392210039. ● **PALAKOL:** Beside: Chaitanya Hospital, Near: Telephone Exchange. **Ph:** 228800, **Cell:** 9247463900. ● **CHITTOOR:** M.B.R.Complex, D.I.Road, **Ph:** 232502. **Cell:** 98852 81530, 9052180134. ● **ADONI:** D.No.21-121, 1st Road, S.K.D. Colony, Near: Montessori School, **Cell:** 93916 44633, 98855 12384. ● **KURNOOL:** D.No. 62/2, Fort, Near : Central Library, **Cell:** 99855 01587. ● **DHONE:** Opp: Raja Theatre, Kothapeta, **Cell:** 93904 95239, 99480 32431 ● **TADIPATRI:** Vaddi Variety Hall, Shop No.26, Upstairs, C.B.Road, **Cell:** 93473 53709, 92900 91456.

ప్రత్యక్షశిక్షణా కేంద్రం ప్రారంభించాలనుకొనే వారు 93466 54210 నెంబర్‌కి ఫోన్ చేసి సంప్రదించండి.

అంతా మౌస్ మాయ!



కలం గొప్పదా! కుంచె గొప్పదా! అంటే అదేం పిచ్చి ప్రశ్న. ఈ రెంటికంటే మౌస్ గొప్పది కదా అనేస్తారు నేటి కుర్రకారు. కాస్త ఎక్కువగా అనిపించినా ఒక విషయం తెలిస్తే మాత్రం వారి మాట నిజమే అనేస్తాం. ఇంట్లో కంప్యూటర్ వుంటే ...దానికి ఇంటర్‌నెట్ కనెక్షన్ వుంటే...ఒక్క మౌస్ క్లిక్‌తో www.worth1000.com లోకి వెళ్లిపోవచ్చు. ఇంక మన చుట్టూ వున్న ప్రపంచం గురించి పట్టించుకోవడం మానేస్తాం. అసలదో విలక్షణ ప్రపంచం. మన ఊహలకు ప్రతిబింబం. మరి ఆ విలక్షణం ఏంటో తెలుసుకుందాం.



ఈ వెబ్‌సైట్ ఆర్టిస్టులపాలిట వరం లాంటిదే అనుకోవచ్చు. ఎందుకంటే అసలు దీన్ని నిర్వహిస్తోందే ఔత్సాహిక ఆర్టిస్టులు కనక. సరే అసలు విషయానికొద్దాం. ఇందులో బోలెడు ఫొటోలుంటాయి. జంతువులుంటాయి. యంత్రాలుంటాయి. క్రిమికీటకాదులుంటాయి. హాలీవుడ్ తారలుంటారు. వాళ్లూ వీళ్లూ అవీ ఇవీ అని పేరు పేరున చెప్పడం కొంచెం కష్టమే. అన్నీ వుంటాయి. అందరూ వుంటారు. కాకపోతే ఏ ఒక్కరూ...ఏ ఒక్కటీ సహజంగా మాత్రం వుండవు. అన్నీ మౌస్‌తో రూపు మార్చుకున్నవే. కాకపోతే ఈ మార్పు తరతమ స్థాయిల్లో వుంటుంది.

ఆర్టిస్టులు మౌస్ సాయంతో ఆకాశంలో భూతాల్ని సృష్టిస్తారు. అదేనండీ కంప్యూటర్‌లో ఫొటో షాప్ వుంటుంది కదా. దాని సాయంతో అన్నమాట. కొన్ని జంతువుల రంగులు, ఆకారాలు కూడా మార్చేస్తారు. దీనికి మార్ఫింగ్‌ని కూడా వాడుకుంటారు. కొందరైతే ఒలిచిన నారింజ తొక్కతో తాబేలును మార్ఫింగ్ చేసి తమాషాగా తయారుచేసేస్తారు. ఇలా ప్రపంచంలో ఏ మూల నుంచైనా తాము చేసిన వాటిని ఈ సైట్‌కి పంపించవచ్చు.



యువతేకాదు. కార్టూన్ చానళ్లకోసం పెద్దల ప్రాణాలు తోడేసే పిల్లల్ని కూడా ఈ సైట్ కట్టిపడేస్తుంది. పక్కకు కూడా కదలనివ్వదంటే నమ్మబుద్ధి కాదు. కాకికి మొసలి మూతి పెడితే... ఎద్దుకు గద్ద రెక్కలు అతికిస్తే... కుక్కకు కోడి ముక్కు తగిలిస్తే... ఎలా వుంటుంది! తమాషాగా కదూ. అదే చిన్నారులైతే మరింత ఆసక్తిగా తిలకిస్తారు. అందుకే ఈ సైట్ వారిని కూడా ఆకట్టుకుంటోందని చెప్పడం.

అయితే ఇందులో అసభ్య చిత్రాలు వుండవా అంటే వున్నా...వాటిలోని అసభ్యత కన్నా ఆ ఫొటోలమీద కళాకారులు చేసిన ప్రయోగమే ఎక్కువగా ఆకట్టుకుంటుంది. హాలీవుడ్ తారలు డైటింగ్ చేస్తే ఎలా వుంటారు? మత్తుమందుల మాయలో చిక్కుకుంటే ఎలా తయారౌతారు? వంటి చిత్రాలు కూడా ఇందులో కనిపిస్తాయి.

రోజూ పోటీలే



ఈ సైట్‌లో రోజూ ఏదో ఒక పోటీ నడుస్తూనే వుంటుంది. ఎవరైనా, ఎక్కడినుంచైనా తమ బొమ్మలు పంపొచ్చు. అదేనండీ మార్ఫ్ చేసిన బొమ్మలు పంపొచ్చు. ఒక్కోసారి నిర్వాహకులే థీమ్ కూడా ఇస్తారు. లేదంటే ఆర్టిస్టుల ఇష్టానికి వదిలేస్తారు. ఈ వెబ్‌సైట్‌లో ఇలా పంపగా వచ్చిన లక్షలాది ఫొటోలు, వేలాది గ్యాలరీలు కుప్పలుకుప్పలుగా వున్నాయనుకోండి. ఇక్కడో చాట్ రూం వుంది. దాని సాయంతో ఏ మూలన వున్న ఆర్టిస్టుతోనైనా బాతాఖానీ కొట్టొచ్చు. సైట్ సభ్యులకు మాత్రమే కొన్ని గ్యాలరీలు సందర్శించే అవకాశం వుంది. అతిథులకు కొన్ని గ్యాలరీలను మాత్రమే చూసే అదృష్టం వుంటుంది.

★



చేతులు వచ్చెనే...

చేతులు తెగిపోయిన మనిషికి చేతులు తిరిగి వస్తే ఎలా వుంటుంది? రెక్కలు వచ్చినంత ఆనందం కలుగుతుంది. ఆ ఆనందాన్ని జర్మనీకి చెందిన ఫార్మర్ కార్ల్ మెర్క్ పూర్తి స్థాయిలో అనుభవిస్తున్నాడు. ఆయనకు 2002లో జరిగిన ఒక దుర్ఘటనలో రెండు చేతులు పోయాయి. ఇక జీవితాంతం ఇలా అవిటివాడిగా గడపాల్సిందేనా! అని బాధపడుతూ కూర్చోలా. మార్గాన్ని అన్వేషించాడాయన. వైద్యులను కలిసి పరిష్కారాన్ని సూచించమని వేడుకున్నాడు. దాని ఫలితమే 2008లో జరిగిన ఆపరేషన్. దీన్ని 15 గంటలపాటు 40 మంది డాక్టర్లు, నర్సుల బృందం విజయవంతంగా చేసింది. అతనికి చేతులను తిరిగి అతికించగలిగింది. ప్రస్తుతం కార్ల్ తన చేతులతో తల వెనుక భాగాన్ని కూడా తాకగలుగుతున్నాడు. గోక్కో గలుగుతున్నాడు. పైగా చేతి వేళ్లతో వస్తువులను తీసుకోగలుగుతున్నాడు. అతికించిన చేతి నరాలు కలిసిపోయి పనిచేస్తున్నాయనడానికిది ఒక చిన్ని ఉదాహరణ. కార్ల్‌తోపాటు, అతనికి చికిత్స చేసిన వైద్యులంతా కూడా చాలా ఆనందంగా వున్నారు.



ఐస్ అక్వేరియం



వావ్! ఈ అక్వేరియంను చూసేవారెవరైనా గజగజ వణికి పోవాల్సిందే. అదేమంటారా! అదంతేనండీ. ఒక్కసారి వెళ్లి చూస్తేగానీ మీకు నమ్మబుద్ధి కాదు. సరే అది సాధ్యం కాదు కాబట్టి మేమే చెప్పేస్తున్నాం. ఇక్కడ కనిపిస్తోంది ఐస్ ఐక్వేరియం. ఇందులో 450 రకాల చేపలున్నాయి. ఇవి మొత్తం 80 జాతుల చేపలు. చూశారుగా ఎన్ని రంగుల, రకాల చేపలో! ఇది జపాన్‌లో వుంది. మైనస్ 20 డిగ్రీల టెంపరేచర్ దగ్గర ఈ అక్వేరియంను రూపొందించారు. సందర్శకులు మామూలుగా వెళితే అంతే సంగతులు. ఆ చలిని తట్టుకోగల జాగ్రత్తలు తీసుకొని మాత్రమే లోపలికి అడుగెట్టాలి. అప్పుడు మాత్రమే లోపలి దృశ్యాలను ఆస్వాదించగలరు. తాజాగా పట్టిన సముద్ర జీవాలను ఈ అక్వేరియం తయారీలో ఉపయోగించారు.

పేద్ద క్యాబేజీ

కొందరు క్యాబేజీకూరను చాలా ఇష్టంగా తింటారు. ఇంకొందరు క్యాబేజీ పూలను ఇష్టంగా పండిస్తారు. ఇదిగో ఫొటోలో కనిపిస్తోన్న వ్యక్తి ఆ రెండో కోవకు చెందినవాడు. చూశారుగా. ఆయన చేతుల్లో ఎంత పెద్ద పువ్వు వుందో. అది ఆయన తోటలోనే పండింది. ఇంతకీ ఇంత పెద్ద క్యాబేజీని పండించన వ్యక్తి పేరు, ఊరు చెప్పరేంటంటరా! పేరు జిమ్మీ హిల్. 54 ఏళ్లు. వెస్టన్ సూపర్ మేర్, సోమర్‌సెట్ వాసి. తనకు కూరగాయలు పండించడమంటే సరదా. అదీ పేద్ద పేద్ద కూరగాయలు సేద్యం చేయడమంటే మరింత సరదా. చూశారుగా క్యాబేజీని. ఇలా ఇదివరలో పేద్ద పేద్ద ఉల్లిపాయలు, దోసకాయలు, క్యారెట్లు పండించాడు. వార్తలకెక్కాడు. ఇంక అంత పెద్ద కూరగాయలను తినడం చాలా కష్టం కదా. అందుకే వాటిని ముక్కలుగా కోసి మిత్రులకు ఇస్తుంటాడు. వారు అందుకు ధన్యవాదాలు చెప్తూ ఏదైనా టీవీ షోలో జనాలందరికీ చూయించొచ్చుగా అని సలహా కూడా ఇస్తుంటారు. కానీ తనకు అదంతా ఇష్టంలేదని సున్నితంగా చెప్తుంటాడు బిల్.

తెలాస!

గుడ్డుతో వసంతం



ఒక్కో చోట ఒక్కో ఆచారం. వసంత రుతువును గుడ్డుతో ఆహ్వానించడం గురించి ఎప్పుడైనా విన్నారా! ఇదిగో బోస్నియాలో అదే చేస్తారు. ఎంచక్కా నది ఒడ్డున అందరూ కలుసుకుంటారు. అక్కడ నిప్పుల మీద కోడిగుడ్లతో టిఫిన్ తయారుచేసుకుంటారు. మిత్రులతో పంచుకుని తింటారు. అంతేకాదండోయ్! నగరాన్ని సందర్శించడానికి వచ్చినవారికి కూడా రుచి చూయిస్తారు. ఇలా వసంత రుతువు తొలిరోజును మిత్రులతో సరదాగా గడుపుతారు. ఈసారి మార్చి 21న ఈ పండుగ జరుపుకున్నారు.

కవిత్వమ్

వసంత ఉగాది స్మృతిలో.....

అరిస్టాటిల్ అన్నట్లు అవనిలో
అరవైపళ్ళ కొక మారుచక్రంలో
ఆకుల్లా.. ఋత గమనం పునరావృతం!
పేరులో ఖరలు, విరోధులు, రాక్షసులున్నా!
ఉగాది సదా శుభాదే!
క్షామాల్ని తొలగిస్తూ క్షేమాన్ని ఇస్తూ!
క్షోభ తొలగిస్తూ శోభ కలిగిస్తూ
క్రొంగొత్త ఆశల హరివిల్లు ఉగాదిని
సంబర అంబరంతో స్వాగతించా!
సాధ్యాసాధ్యాలు, వాస్తవ అవాస్తవాలు
కాంచలేని, అధిగమించలేని మధ్యతరగతి జీవితం!
లెక్కకు, ఎక్కానికి అందని జీ(వి)తం!
'మోర్' షాపింగ్ మాల్‌లో "మజా" తాగే యువతకు
మామిడి చిగుళ్ల, వేపపూతల సువాసనలెలా తెలుస్తాయి!

పండుగ సరుకులు - ఉగాది పచ్చడి ఖరీదు చేసా.
కాలంతో పరుగులు తీసే అమ్మాయి, అల్లుడు
ఐటీ - హైటెక్ సిటీకి కొలువుకై దారి తీసే కొడుకు, కోడలు
క్రష్‌లో పిల్లల్ని దింపి, శిల్పారామంలో ఉగాది పచ్చడి (చే) చూస్తూ
నెట్‌లోనే పూజలు, నైవేద్యాలు పెడతాం అనే నేటి తరానికి
శాల్యూట్
కోయిల కూకూ రాగాలు, శాస్త్రులు గారి పంచాంగ శ్రవణాలు
కవి పండిత సమ్మేళనాలు, ఆలయాల్లో అర్చనలు క(వి)నిపించని
అంతస్థు భవనాల్లో బందీకృతం బాధ అనిపించింది
అర్ధరాత్రి తాగే, తూలే ఆంగ్ల వత్సర ప్రాధాన్యత
అచ్చ తెలుగు సంవత్సరాదికివ్వలేని (దు)స్థితి
పట్టు లంగా ఓణీలో పదహారణాల తెలుగు కన్యకు
అర్ధనగ్నంగా క్యాట్ వాక్‌లు సాగించే సుందరికి తేడాలు
తెలియని పాశ్చాత్య విషమేఘాలు... తొలిగేదెన్నడో!
ఖరకిరణాల చైతన్య స్రవంతి నా ఇంటిపై వంటిపై ప్రసరించాలి!!

-తంగిరాల చక్రవర్తి

ఆ కాలం రావాలి...



వర్తమానం... పసిమొగ్గల విలాపదినం
మేము నుండి జారిన నేను... ఓ లోకం
ఆ లోకం .... ఒంటరితనం
పర్యవసానం... బలవన్మరణం
ఆకర్షణల ... బతుకొక కల
ఆశలను చిగురించనీయరు
ఆశయాలకు సృజనను జోడించనీయరు
'ట్రస్ట్' అనబడు శత్రు సమూహపు గదులలో
'క్రష్' అవుతున్న యువత
బతుకే భారం... ఆశలు లేవు.. నిరాశ తప్ప
ఆనందమంటే ప్రాజెక్టులను పట్టడం.. టార్గెట్లను
అందడం
లేకుంటే... ఆకుపచ్చని కాగితం అందుకోవడం
ఇరవైల దశకంలో... నిస్పృహల పద్మవ్యూహంలో
ఆత్మహత్యలు కూడా ఓ ఫ్యాషన్
ఫ్యాషనంటే పడిచచ్చే యువతకదే మార్గం

వాస్తవిక దృక్పథం లేదు... ఓటమికి అంతులేదు
నేటి 'యువత' ఒంటరి...
'విడిపోయే దిశగా' సాగే బాటసారి
'మార్మెలాదోవ్' కన్నా దురదృష్టకర జీవి
అంతరిస్తున్న సౌందర్యం... నిర్వీర్యమైన మేధోమథనం
వెరసి భయవిహ్వలత.... ఫలితం... మరణం
చేయూతనివ్వని పేరెంట్స్... మానసిక వ్యాధుల
'పేటెంట్స్'
చిన్న చిన్న వైఫల్యాలకూ చావే శరణ్యం
బతికి సాధించేది గుర్తించరు... చచ్చేం సాధిస్తారో
ఎరుగరు
కాని... నిరంతరం జీవన్మరణం
ఒక్కసారి ఆలోచించాలి.. అవలోకించాలి
'ఆత్మ'ను చంపుకోని... కాలం రావాలి

- భమిడిపాటి గౌరీశంకర్

హైకూలు

పొలం పండి ఒంగింది
రైతు వెన్నెముకలా
చెమట చుక్కల్లా గింజలు

బాబు పలికాడు ఎబిసిడి
నాన్న మనసు మురిసి
సాఫ్ట్‌వేరై అమెరికాలో వాలింది

అడుగంటిన జలాలు
నీళ్లకోసం యుద్ధాలు
ప్రజల కళ్లలో నీటి ప్రవాహాలు

నీలి మేఘాల్లో ముత్యాలు
ఆకాశంలో మెరిసి
నా కవితల్లో కురిశాయి

టీవీలో కత్తులు, బాంబులు
నట్టింట్లో హింస
పసి హృదయాలు ముక్కలు

జమిందారు కూడా దానం చేశాడు
గరీబులకు, గల్లీలకు
దోచిన దాంట్లో కొంత

కార్నర్‌లో అమ్మాయి కన్నుగీటింది
నరాల్లో సలపరింత
పర్సుల్లో నోట్లకు కాళ్లు మొలిచాయి



రోడ్డుమీదే నూర్పిళ్లు
వాహనాలే దున్నపోతులు
కూలీలు దొరక్క కష్టాల్లో రైతులు

- పుప్పాల కృష్ణమూర్తి

నవ్వుల్ - పువ్వుల్

వేషం కోసం...

కొత్త నటుడు : సర్! మీ సిన్మాలో నాకు ఒక వేషం కావాలి.

కొత్త నిర్మాత : తప్పకుండా ఇస్తా. బిచ్చగాడి వేషం. కాస్త శరీరం తగ్గించుకుని కనిపించు.

మా నాన్న!

టీచర్: రమణా! మీ ఇంటికి న్యూస్ పేపర్ వస్తుందా?

రమణ : మా ఇంటికి రాదు టీచర్. మా పక్కింటికి వస్తుంది.

టీచర్: వాళ్లకొస్తే మీకెలారా?

రమణ: వాళ్ల ఉదయం తొమ్మిదింటికి కానీ నిద్ర లేవరు. వాళ్ల న్యూస్‌పేపర్ ముందు చదివేది మా నాన్నే.

మేల్కొలుపు?!



ప్రేక్షకుడు : మీ థియేటర్‌లో దోమలు, నల్లులు, బొద్దింకలు, బల్లులు, తేళ్లు ఉన్నాయి. ఇలాగైతే ఎలా సార్?

యజమాని : సిన్మా కొచ్చి సీట్లో నిద్రపోయే వారిని మేల్కొలుపుతుంటాయి లెండి.

ముంతాజ్

భార్య : షాజహాన్ తన భార్య ముంతాజ్ జ్ఞాపకార్థం తాజ్‌మహల్ నిర్మించాడు. మరి ఒకవేళ నేను ముందుగా పోతే మీరు నాకోసం ఏం కట్టిస్తారు?

భర్త : మార్కెట్లో తాజ్‌మహల్ బొమ్మ కొని నీ ఫొటో దగ్గర గుర్తుగా పెడతాను.

అరిగిన సబ్బు

సేల్స్‌గర్ల్ : మేడమ్! ఈ సోపు ఒక ప్రముఖ సిన్మాతార రోజుకు మూడు పర్యాయాలు వాడుతుంది. మీరూ వాడి చూడండి.

గృహిణి : ఆ తార అరగదీసిన సబ్బు నాకెందుకమ్మా. కొత్తది తయారయ్యాక పట్టుకునిరా.

జె.సుధాకర్ పట్నాయక్, కాకినాడ.

వికారం

పేషెంట్ : నాకు వికారం, వాంతులు డాక్టర్!

డాక్టర్ : ఎప్పట్నుంచి?

పేషెంట్ : మీ హాస్పటల్‌కి వచ్చినప్పటినుండి.

సంబంధం

రాజు : మొన్న నీకు సంబంధం చూశారన్నావు కదరా. ఏమైంది?

వాసు : చెడిపోయింది.

రాజు :అదేం?

వాసు : అమ్మాయి ఎవడో తలకి మాసినవాణ్ణి ప్రేమించిందట. వాణ్ణే చేసుకుంటుందట.

వాసు : అలా అనకురా. ఆ తలకమాసినవాణ్ణి నేనే.

పొడిచేస్తా

ఉదయ్ : ఈ మధ్య నాకు ప్రతీదానికీ కోపం ఎక్కువగా వస్తోంది డాక్టర్!

డాక్టర్ : ఎందుకలా?

ఉదయ్ : ఏ...ఏ..ఏ..నాకలా అడిగితే చిరాకు. పొడిచేయ్యాలనిపిస్తుంది.

పట్టుచీర

భార్య : ఏవండీ... నాకు పట్టుచీర తెస్తానన్నారు కదా. ఎప్పుడు తెస్తారు?

భర్త : ఉండవే... ఇప్పుడే కదా పట్టుపురుగులను పెంచడం మొదలుపెట్టాను. అంత కంగారైతే ఎలా?

- ముత్యాల శరత్‌బాబు, బెండమూర్లంక.

ఏం పేరు?

మొదటి వ్యక్తి : నేను సన్యాసం పుచ్చుకుంటున్నాను. ఏం పేరు పెట్టుకోమంటావు?

రెండవ వ్యక్తి : 'రసిక బ్రహ్మానంద' అని పెట్టుకో. నీపేరు బాగా పాపులర్ అవుతుంది.

వై. సత్యనారాయణ, విజయవాడ.

జోక్స్ బాగా వేస్తారా? మరైతే ఆలస్యం ఎందుకు! కార్డు మీద రాసి పంపండి. పాఠకులను కడుపుబ్బ నవ్వించండి. మా చిరునామా: స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, ఎం.హెచ్.భవన్, ప్లాట్‌నెం.21/1, ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్

జనం గురించి మాట్లాడడం కమ్యూనిజమైతే... నేను కమ్యూనిస్టునే!

సినిమా కబుర్లు



ఆరు పాటలు, మూడు ఫైట్ల ఫార్ములాతో గబగబా నాలుగు రాళ్ళు వెనకేసుకోవడానికి తాపత్రయపడే తెలుగు చిత్ర పరిశ్రమలో ఆయన అందుకు భిన్నమైన వ్యక్తి. సినిమాను కేవలం సొంత ఆర్థిక లాభం కోసం, సినీ ప్రేక్షకుడికి ఆనందం కోసమే పరిమితం చేయకుండా, చూసేవాళ్ళను ఆలోచనలోకి నెట్టాలని ప్రయత్నించడం ఆయనలోని సుగుణం. ఇప్పటి దాకా ఆయన తీసినవి ఓ డాక్యుమెంటరీ, ఎనిమిది చలనచిత్రాలు. సాధించినవి కొన్ని నంది అవార్డులు. మొన్న బాలల చిత్రం 'హీరో', నిన్న అభివృద్ధి ముసుగులో సెజ్‌ల సుడిగుండంలో చిక్కుకున్న 'సొంత ఊరు', ఇవాళ కార్పొరేట్ సంస్థల వలలో చిక్కుకున్న మత్స్యకారుల బతుకు వెతల 'గంగపుత్రులు'! ప్రతి సినిమా ఓ పోరాటమైన ఆయన - దర్శక, నిర్మాత పి. సునీల్‌కుమార్ రెడ్డి. వాణిజ్య చిత్రాల వెల్లువలోనూ ఏటికి ఎదురీదుతున్న ఒంటరి సైనికుడు. ఆయన తాజా చిత్రం 'గంగపుత్రులు' కార్పొరేట్ సంస్థల పదఘట్టనల కింద నలిగిపోతున్న పల్లెకారుల జీవితానికి ప్రతిబింబమైన మంచి సినిమాగా అభిమానులు, మేధావుల ప్రశంసలను అందుకుంటోంది. సమాజాన్ని ప్రతిబింబిస్తూనే, పంచదార అద్దిన మందుబిళ్ళగా సందేశాత్మక సినిమాలు రూపొందించాలని కంకణం కట్టుకున్న సునీల్ కుమార్ రెడ్డి తన తదుపరి చిత్రానికి నల్గొండ జిల్లా తదితర ప్రాంతాల్లోని ఫ్లోరైడ్ సమస్యను ఎంచుకున్నారు. "మంచి సినిమాకు మంచి రోజులు వస్తాయ"ని నమ్ముతున్న ఈ మాజీ జర్నలిస్టు - ఇంజనీరింగ్ పట్టభద్రుడితో ముఖాముఖి

సినిమాల ద్వారా ఏం సాధించదలిచారు? డబ్బు? పేరు? మరింకేదైనా?

ఈ మాధ్యమం ద్వారా సమాజంలో అస్తిత్వాన్ని వెతుక్కుంటున్నాను. మన ప్రమేయం లేకుండానే మనం పుట్టాం. చివరకు ఏం జరుగుతుందనేదీ (చనిపోవడం) మనకూ తెలుసు. మరి, ఆ మధ్యన బతికిన రోజుల్లో మనం ఈ సమాజానికి ఏ విధంగా ఉపయోగపడతాం, ఈ సమాజానికి ఏ రకంగా పనికొస్తామన్నది నా ఆలోచన. అలా పనికొచ్చే పని ఏదైనా చేయాలన్న ప్రయత్నంలోనే ఈ సినిమాల రూపకల్పన.

దానికి సినిమాలనే ఎందుకు ఎంచుకున్నట్లు?

నేను మొదట్లో జర్నలిస్టును. విశాఖపట్నంలో 'సిటీ రౌండప్' అనే దినపత్రికనూ, 'కోకిల' అనే మాసపత్రికనూ తెలుగులో నడిపాను. అలాగే, ఢిల్లీలో ఉన్నప్పుడు విద్యార్థుల కోసం 'పీ నట్స్ ఫర్ ఫన్ సేక్' అనే వ్యంగ్య పత్రికను విద్యార్థుల మాసపత్రికగా ఇంగ్లీషులో నడిపాను. అయితే, పత్రికలు చదువుకున్నవాళ్ళకీ, టీవీ మీడియమ్ కొంత నాన్-సీరియస్ పీపుల్‌కీ పరిమితం. చదువుతో పని లేకుండా, వీలైనంత ఎక్కువ మందితో నా ఆలోచనల్ని పంచుకోవడానికి సినిమాలే సరైన మాధ్యమమని భావించా. అందుకే, ఇటు వైపు వచ్చాను.

కానీ, మీరు కష్టపడి చేస్తున్న ప్రయత్నాలు ఆశించిన ఫలితాలు ఇస్తున్నాయంటారా?

చూడండి. ఇది ఒక్క రోజులో జరిగే పని కాదు. ఒక వ్యక్తి నడిచినంత మాత్రాన అడవిలో దారి ఏర్పడదు. పదిమందీ అటువైపు నడిస్తే, అక్కడ ఆ తరువాతి వాళ్ళు నడవడానికి వీలుగా బాట ఏర్పడుతుంది. కానీ, ఆ బాట ఏర్పడే క్రమంలో ముందుగా అడవిలో నడిచేవారికి కాస్త ఎక్కువ ముళ్ళు గుచ్చుకుంటాయి. తప్పదు. కానీ, ఇన్నేళ్ళ శ్రమ, ఇంత కృషి తరువాత ఆర్థికంగా కూడా నష్టం లేని రీతిలో ఈ రకమైన అర్థవంతమైన చిత్రాలను రూపొందించవచ్చని నిరూపించే దశకు దాదాపుగా దగ్గరగా వచ్చాను.

జర్నలిస్టుగా మీ పూర్వాశ్రమ అనుభవం సినిమాల రూపకల్పనకు ఏ మేరకు ఉపకరించింది?

సినిమాను జర్నలిజానికి కొనసాగింపుగా భావిస్తున్నాను. పత్రికలు, టీవీ, సినిమా - ఇలా ఏ మీడియా అయినా సరే సామాజిక ఆయుధమని నా నమ్మకం. అందుకే, దాన్ని సామాజిక ప్రయోజనం కోసం సమర్థంగా వాడాలని నా ప్రయత్నం. అయితే, సినిమా అనే మీడియా చాలా ఖర్చుతో కూడుకున్నది కావడంతో ఎక్కువమంది దీనితో ప్రయోగం చేయలేకపోతున్నారు. ఇవాళ క్రైమ్, హారర్... ఇలా రకరకాల కోవలకు చెందిన చిత్రాలు ఉన్నట్లే, 'ప్రయోజనాత్మక సినిమా' అనే చిత్రాల కోవను కూడా నిలబెట్టాలని నా ప్రయత్నం. ఇదేదో నేను కొత్తగా చేస్తున్నది కాదు. గూడవల్లి రామబ్రహ్మం 'మాలపిల్ల' (1938) చిత్రం నాటి నుంచి జరుగుతున్నదే. నా ముందు వాళ్ళు చేశారు, నేను చేస్తున్నాను, నా తరువాతి వాళ్ళూ చేస్తారు!

కానీ, ఇవాళ తెలుగు సినీ రంగంలో ఇలాంటి చిత్రాలు చాలా తక్కువ కదా!

సినిమా ఎంతటి శక్తిమంతమైన మాధ్యమమో స్టాలిన్ లాంటి వాళ్ళు అప్పట్లోనే గుర్తించారు. అందుకే, అక్కడ అప్పటిలోనే అంత మంచి సినిమాలు వచ్చాయి. కానీ, దురదృష్టవశాత్తూ, మన సినీ రంగం 'వ్యక్తి ఆరాధన' కేంద్రంగా నడుస్తోంది. సమస్యలనూ, వ్యవస్థనూ వదిలేసి, వ్యక్తి వైపు వెళ్ళి, అతని చుట్టూ తిరుగుతోంది. మనుషులు, వారి సమస్యల గురించి కాకుండా, ఒక వ్యక్తికి విలన్ ద్వారా ఉన్న ఇబ్బంది గురించి మాట్లాడే ఫార్ములాలోకి సినిమా జారిపోయింది. మట్టి కథలు, మనిషి కథలు చెబితే, కాసులు కురిపించవేమోనని మన హీరోలకూ, నిర్మాతలకూ ఓ చిన్న భయం.

'ఇలాంటి అంశాలు, కథలు సమకాలీన సమాజంలో నిత్యం చూస్తున్నవీ, తెలిసినవేగా! సినిమాకు వెళ్ళీ, అవే చూడాలా' అని కొందరి వాదన!

మన గురించి మనకు ఎంతో బాగా తెలిసినా, అద్దంలో చూసుకుంటాం కదా! ఇదీ అంతే! మనల్ని మనం నిష్పాక్షికంగా చూసుకొనే అవకాశాన్ని ఈ సినీ కళ రూపం కల్పిస్తుంది. మన సమాజానికి అద్దం పడుతుంది. తల దువ్వుకోవడానికి కూడా అద్దం కావాల్సి ఉన్నప్పుడు, సమాజాన్ని దువ్వుకోవడానికీ, తప్పులు సరిదిద్దుకోవడానికీ ఇలాంటి సినిమాలు కావాల్సిందే!

మరి, సమస్యలకు మీరు చూపే పరిష్కారం?

సినిమా రూపకర్త ఓ ప్రబోధకుడు కావాల్సిన అవసరం లేదు. ప్రజలే మెరుగైన, అసలు సిసలు న్యాయమూర్తులు. ప్రజల భావోద్వేగాలకు సెల్యులాయిడ్ రూపమిచ్చి, వాళ్ళ బాధలకూ, కష్టనష్టాలకూ తెర మీద ఓ వేదిక కల్పించే అనుసంధాత దర్శకుడంటే! నా పని అంత వరకే!

పరిస్థితులను సినిమా అనే అద్దంలో చూపడమే దర్శకుడి పని అని నా భావన. తల దువ్వుకోవాలని కానీ, వద్దని కానీ, ఎలా దువ్వుకోవాలని కానీ చెప్పనక్కరలేదని నా అభిప్రాయం. చూశాక, తాము ఏం చేయాలన్నది జనమే నిర్ణయించుకుంటారు. వాళ్ళను ఆ మేరకు ఆలోచింపజేయగలిగితే నేను, నా సినిమా సఫలమైనట్లే!

మరి, చుట్టూ ఉన్న వాణిజ్య వాతావరణంలో ఎన్నాళ్ళీ ఒంటరి పోరాటం?

నేనేమీ ఒంటరినని అనుకోవడం లేదు. నాలో ఉన్నటువంటి భావనే ఇంకా ఎంతో మందిలో ఉంది. అందుకే, నేను ఇలాంటి అంశాలపై గొంతెత్తినప్పుడు, మరెంతోమంది స్వరం కలుపుతున్నారు. చుట్టూ ఉన్న పరిస్థితుల పట్ల ఇలా ఒకే విధమైన భావోద్వేగం ఉన్న నటీనటులు, సాంకేతిక నిపుణులు, సమాచార సాధనాల వారందరి కలిసికట్టు భాగస్వామ్యం వల్లే ఇలాంటి 'అర్థవంతమైన సినిమా' తయారవుతోంది. నెమ్మది, నెమ్మదిగా ఇలాంటి సినిమాలకు ప్రోత్సాహం లభిస్తోంది. ఇలాంటి మంచి చిత్రాలు చూడాలనే ఆసక్తి ఉన్న ఓ ప్రేక్షక వర్గం కూడా తయారవుతోంది. వీళ్ళందరూ నా లాంటి వాళ్ళకు అండదండ.

సాంకేతికంగా కూడా 'డిజిక్వెస్ట్' లాంటి వారు మీకు అండగా దొరికినట్టున్నారే!

బసిరెడ్డి ప్రమోటర్‌గా వ్యవహరిస్తున్న 'డిజిక్వెస్ట్ ఇండియా లిమిటెడ్' సంస్థ, మా 'శ్రావ్య ఫిల్మ్స్' పక్షాన యెక్కలి రవీంద్రబాబు సహ భాగస్వామ్యంలో 'గంగపుత్రులు' చిత్రాన్ని నిర్మిస్తూ, దర్శకత్వం వహించాను. ఈ చిత్రం కోసం అత్యుత్తమ డిజిటల్ సాంకేతిక సామగ్రిని 'డిజిక్వెస్ట్' అందించింది. దీనితో పాటు, ఎల్బీ శ్రీరామ్, జీవా, సుబ్బరాజు తదితర కళాకారుల నుంచి కూడా ఎంతో సహకారం లభించింది. ఇలాంటి సహకారం లభిస్తే, ఆర్థికంగా కూడా నష్టపరచని సినిమాలు తీయగలననే నమ్మకం ఏర్పడింది.

జాతీయ, అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలను కూడా లక్ష్యంగా పెట్టుకున్నట్లున్నారే!

నిన్న 'సొంత ఊరు', ఇవాళ 'గంగపుత్రులు' – రెండూ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలకు వెళ్ళాయి. ఇతివృత్తంలోని బలం, సాంకేతికతలోని నాణ్యతల ద్వారా అంతర్జాతీయ వేదికపై తెలుగు సినిమా గర్వంగా తలెత్తుకోవాలని నా కోరిక. అందులో ఈ రెండు చిత్రాలూ సఫలమయ్యాయని ఆనందంగా ఉంది. 'సొంత ఊరు' చిత్రం దాదాపు 10 జాతీయ, అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో పాల్గొంది. తాజా 'గంగపుత్రులు' సైతం అమెరికాలోని క్యాలిఫోర్నియాలో ఈ ఏప్రిల్‌లో జరగనున్న 'రివర్‌సైడ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ముగింపు చిత్రంగా ప్రదర్శితమవుతోంది. ఏప్రిల్ 17న జరిగే ఈ ప్రదర్శనకు మా నిర్మాతల్లో ఒకరైన బసిరెడ్డి గారు హాజరవుతున్నారు.



'గంగ పుత్రులు'లో ఓ దృశ్యం

ఇంతకీ ఈ 'గంగపుత్రులు'కు ప్రేరణ ఏమిటి?

ఏడో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నేను సోంపేటలో చదువుకున్నా. అక్కడి ఆ సముద్రం, ఆ మత్స్యకారులు, వాళ్ళ జీవితంలోని వెలుగు నీడలు – అన్నీ నాకు బాగా తెలుసు. అలాగే, గంగవరం దగ్గర ఊరు ఊరంతా ఖాళీ చేయించి, పోర్టు కట్టడం నేను చూశాను. ఇవాళ్టి కాకరాపల్లి ఘటనా మన కళ్ళెదురుగా జరిగిందే! ఇవాళ మనం స్థూల జాతీయోత్పత్తి (జి.డి.పి) అభివృద్ధి పరుగుల్లో పడి, మనిషి అభివృద్ధిని మరిచిపోతున్నాం. ఇవాళ సమాజంలో ఇంతటి అంతరాలకు కారణమవుతున్న 'మార్కెట్ ఆర్థిక వ్యవస్థ' అంటే నాకు తగని నిరసన. అలాంటి నాలోని భావావేశాలకు రూపమే – ఈ 'గంగపుత్రులు'.

ఈ చిత్రంలో మీరు మీడియానూ కూడా వదలకుండా, వ్యంగ్యాస్త్రాలు సంధించారే?

అది వ్యంగ్యం కాదు. నాలో రగులుతున్న బాధకు వ్యక్తీకరణ. ఒక వ్యక్తినో, వ్యవస్థనో విమర్శించడం కాకుండా, వాళ్ళ నిస్సహాయతనూ, వాళ్ళను ఆ పరిస్థితుల్లోకి నెట్టేసిన పరిణామాలనూ సినిమా ద్వారా ప్రతిఫలించాలని ప్రయత్నించా. ఇవాళ మన ఓటర్లలోని అవినీతి వల్లే అవినీతిపరుడైన రాజకీయ నేత తలెత్తుతున్నాడు. కాబట్టి, అది అతనొక్కడి తప్పు కాదు. ఈ సమాజం, వ్యవస్థ, మనుషుల సామూహిక వైఫల్యం. అలాగే, వెధవ పని చేసి డబ్బు సంపాదించైనా సరే, బెంజి కారులో తిరిగేవాడే గొప్ప అన్నట్లు మీడియా చూపెడుతోంది. ఇలా ప్రజలకు తప్పుడు రోల్ మోడల్స్‌ను మీడియా అందిస్తోందన్నది నా ఫిర్యాదు. అలాంటివన్నీ 'గంగపుత్రులు'లో స్పృశించాను.

ఇలాంటి ఇతివృత్తాలతో తీసే చిత్రం చివరకు ఓ డాక్యుమెంటరీగా మిగిలిపోయే ప్రమాదం ఉంది కదా!

ప్రేక్షకుణ్ణి మనం తెర మీది కథలో లీనం చేయాలి. విజ్ఞానం పెంచాలి. వినోదం పంచాలి. అదే సమయంలో జీవితమంటే కేవలం ఏడుపులు, కన్నీళ్ళే కాదు. ఇలాంటి కష్టాల్లో కూడా వాటిని లెక్క చేయకుండా చిన్న గుడిసెలో నవ్వుకుంటూ, హాయిగా జీవితం గడుపుతూ, రేపటి మీద ఆశతో బతుకుతున్న సామాన్యుల జీవితాల ద్వారా ప్రేక్షకుల్లో భవిష్యత్తు మీద ప్రేమ కలిగించాలి. అందుకే, అటు మానవీయ భావోద్వేగాలనూ, ఇటు నిజజీవితంలోని హాస్యాన్నీ కథాకథనంలో మిళితం చేస్తూ వస్తున్నా.

ఇలాంటి చిత్రాల్లో మీకు ప్రేరణ, మార్గదర్శకులెవరు?

నాకు వేరే మార్గదర్శకులంటూ ఎవరూ లేరు. నాలో ప్రేరణ కలిగించేది ప్రజలే! ఆర్టీసీ బస్సుల్లో, రైల్వే ప్లాట్‌ఫారమ్‌ల మీద జనంలో నుంచే నా కథలు, సన్నివేశాలు, పాత్రలు తయారవుతుంటాయి. నిజజీవితంలో నుంచే ప్రేరణ పొందుతుంటా.

నిన్న సెజ్‌ల మీద 'సొంత ఊరు', నేడు కార్పొరేట్ సంస్కృతి మీద 'గంగపుత్రులు', రేపు ఫ్లోరైడ్ సమస్య మీద తదుపరి చిత్రం! మీరు కెమేరా పట్టుకున్న కమ్యూనిస్టా?

(ఒక్కసారిగా నవ్వేస్తూ...) నాకు తెలియదండీ! జనం గురించి మాట్లాడడం కమ్యూనిజమ్ అయితే, నేను కమ్యూనిస్టునే! స్వేచ్ఛను పూర్తిగా అనుభవిస్తూ, భావప్రకటన స్వాతంత్ర్యం ఉన్న పౌరుడిగానే సినిమా తీస్తున్నా. జనంలో ఒకడిగా నాలోనూ ఎన్నో లోపాలున్నాయి. నాతో సహా అందరిలోనూ ఉన్న లోపాలను విమర్శిస్తున్నా.

ఇంతకీ 'గంగపుత్రులు' లాంటి ఇతివృత్తాల్లో విలన్ ఎవరు?

విలన్ ఇంకెవరు! మనిషిలోని దురాశే! ఈ సినిమాలో నా ద్వేషమంతా ఆ దురాశ మీదే! అంతే తప్ప, చుట్టుపక్కలి పరిణామాల వల్ల నిస్సహాయంగా పరిస్థితులకు లొంగిపోయిన మనుషుల మీద కాదు.

'గంగపుత్రుల'ను చూసిన, చూడాల్సినవారికి ఏం చెప్పదలిచారు?

సోంపేట, గంగవరం, కాకరాపల్లి లాంటి ఘటనలు కేవలం ఏదో ఒక సామాజిక వర్గానికి ఎదురైన సమస్యలు కావు. పక్కింట్లో పడిన దొంగ, దొడ్డిదారిన మన ఇంట్లోకి కూడా రావచ్చు. కాబట్టి, దొంగ వచ్చే దాకా నిరీక్షిస్తూ కూర్చోవద్దు. చైతన్యవంతులై, నిద్ర మేల్కొండి. జాగ్రత్త పడండి.

ఇలాంటి అర్థవంతమైన సినిమాలు తీయదలిచిన ఔత్సాహికులకు మీరిచ్చే సలహా?

మీ సంకల్పం, నిబద్ధత ఎంత బలంగా ఉంటే, లక్ష్యాన్ని చేరుకొనే అవకాశాలు అంత ఎక్కువ. కాబట్టి, సినిమా రూపకల్పనకు తగిన బలాల కోసం బయట ఎక్కడో వెతుక్కోకండి. మీ లోపల మీరే వెతుక్కోండి. విజయం లభిస్తుంది. నేను ఆచరించిన విజయసూత్రం అదే!

- రెంటాల జూనియర్



కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయం

హాలు వరకూ సందర్శకులు వెళ్లి రావచ్చు. లోపలికి అనుమతించరు.

మార్చి, సెప్టెంబర్ నెలల్లో మూడు రోజులు అస్తమించే సూర్యకిరణాలు అమ్మవారిపై ప్రసరించడం ఈ ఆలయానికున్న ప్రత్యేకత. ఆయా రోజుల్లో విశిష్టపూజలు జరుపుతారు. గర్భగుడిలో అమ్మవారి విగ్రహానికి ఇరువైపులా మహాకాళీ, మహాసరస్వతీ కొలువై ఉంటారు. ఇవే కాకుండా వినాయకుడు, శివుడు, నంది విగ్రహాలు కూడా ఉన్నాయి. రద్దీ ఎక్కువగా ఉండే సమయంలోనైతే దూరం నుండే అమ్మవారి దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది. ఇక్కడ ఇంకో విశేషం ఉంది. అమ్మవారికి సమర్పించిన చీరలూ, దుస్తులూ తిరిగి భక్తులకే ప్రసాదంగా ఇస్తారు.

ఈ ఆలయ ప్రాంగణంలో రంగురంగుల పొడులు దొరుకుతాయి. ఇక్కడికి వచ్చినవారు వీటిని తప్పకుండా కొనుక్కెళుతుంటారు. పంచగంగ నదీ తీరంలో ఉన్న ఈ నగరం చెప్పులకు ప్రసిద్ధి. సందర్శకులు ఇక్కణ్నుండి తీసుకెళ్ళే వాటిలో చెప్పులు తప్పనిసరిగా ఉంటాయి. వీటి తర్వాత ఇక్కడ చౌకగా దొరికేవి ఎండు ద్రాక్ష, జీడిపప్పు. వీటిని తీసుకెళ్లకుండా ఎవ్వరూ ఉండరు కదా.

మహాబలేశ్వర్

పశ్చిమ కనుమల్లోకెల్లా ఎత్తయిన ప్రదేశం మహాబలేశ్వర్. ఎత్తయిన పర్వత శ్రేణులూ, లోతైన పచ్చని లోయలూ వాటి మధ్యలో కనిపించే స్ట్రాబెర్రీ, రాస్బెర్రీ తోటలూ... ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే వస్తాయి. అక్కడి ఇళ్లని చూస్తే ఆశ్చర్యం కలుగక మానదు. అక్కడ కొన్ని అక్కడ కొన్ని ఇళ్లు ఉంటాయి. ఇంత పెద్ద అడవుల్లాంటి ప్రదేశంలో వీరు ఎలా ఉంటున్నారా అనిపిస్తుంది. వీరు ఇంటి అవసరాలకు ఏం కావాలన్నా ఆ పెద్ద కొండమీద నుండి కిందికి వెళ్లాల్సిందే. ఇక్కడి ప్రకృతి సౌందర్యం మనల్ని అడుగు ముందుకు వెయ్యనివ్వదు. ఇక్కడి సరస్సులో పడవల్లో విహరిస్తూ పశ్చిమ కనుమల అందాల్ని చూస్తూ అక్కడే ఉండిపోవాలనిపిస్తుంది. ఇక్కడి వీధుల్లో స్ట్రాబెర్రీలు చాలా చౌకగా దొరుకుతాయి. ఇంకా తేనె, స్థానికంగా తయారుచేసే జామ్ బాటిళ్లు కూడా ఉంటాయి.

అక్కడి నుండి పంచగనిమీదుగా పూనె వెళ్లొచ్చు. ఘాట్‌రోడ్డు మలుపులతో పాటు నున్నగా జారిపోయే హైవేమీద ప్రయాణం భలే మజానిస్తుంది. పూనెకి సమీపంలో 'న్యూ కత్రాజ్' సొరంగ మార్గం (ఇది ఒకటిన్నర కిలోమీటర్ల పొడవు ఉన్న టన్నెల్) ఉంది. ఈ మార్గం అంతా చీకటిగా ఉన్నా మధ్యమధ్యలో లైట్లు ఉండడంతో అంతగా భయం అనిపించదు. ఈ టన్నెల్‌లో ప్రయాణించడం భలే సరదాగా ఉంటుంది.

పూనె నగరంలో దగుడుశేర్ గణపతి మందిరం చూడదగ్గ ప్రదేశం. బాలగంగాధర తిలక్ స్ఫూర్తితో 1893లో బొంబాయికి చెందిన దగుడుశేర్ ఆధ్వర్యంలో ఈ మందిరాన్ని నిర్మించారట. ప్రజల్లో దైవభక్తి ద్వారా దేశభక్తిని పెంపొందించి చైతన్యవంతుల్ని చెయ్యాలనే ఆకాంక్షతో ఏటా గణేష్ ఉత్సవాలు జరిపేవారట. అవే ఈనాడు దేశవ్యాప్తంగా విస్తరించాయి. వజ్రాలూ, కెంపులూ పొదిగిన బంగారు కవచాన్ని తొడుక్కున్న చలువరాతి వినాయకుడు ఎంతో అందంగా కనిపిస్తాడు. ఈ మందిరంలోని శిల్పాల్ని చూడ్డానికి ఎక్కడెక్కడినుండో భక్తులు వస్తుంటారు.

తర్వాత చూడాల్సిన ప్రదేశం భూలేశ్వర్ ఆలయం. ఇది పూణె నగరానికి 50 కిలోమీటర్ల దూరంలో ఎత్తైన కొండమీద ఉన్న శివాలయం. మంగళ్‌గఢ్‌కోటనే 13వ శతాబ్దంలో భూలేశ్వర్ ఆలయంగా మలిచారని చెబుతారు. ఇక్కడే పార్వతీదేవి తన నృత్యంలో పరమశివుని మెప్పించి వివాహమాడిందని స్థలపురాణం. ఇక్కడ శివరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతాయి.

జ్యోతిర్లింగ దర్శనం...

మహారాష్ట్ర మొత్తంలో మూడు జ్యోతిర్లింగాలున్నాయి. అందులో ఒకటి భీమశంకర్ జ్యోతిర్లింగ ఆలయం. మిగతావి నాసిక్‌లోని త్రయంబకేశ్వర్, ఔరంగాబాద్‌లోని ఘృష్ణేశ్వర్. ఈ భీమశంకర్ జ్యోతిర్లింగ ఆలయం పూనె నగరానికి 135 కిలోమీటర్ల దూరంలో సహ్యాద్రి పర్వతశ్రేణుల్లోని అటవీప్రాంతంలో ఉంది. కృష్ణానదికి ఉపనదైన భీమానది పుట్టినచోటుకి దగ్గరలో ఉంది ఈ ఆలయం. దీనికో స్థల పురాణం కూడా ఉంది.

18వ శతాబ్దంలో నిర్మించిన ఈ ఆలయం పూజాదికాలకు శివాజీనే ఏర్పాట్లు చేశాడట. గర్భగుడి కొంచెం లోతైన ప్రదేశంలో ఉంటుంది.

★



భీంశకర్ ఆలయం

దగుడుశేర్ గణపతి



భూలేశ్వర్ ఆలయం



సంప్రదాయాల సంవత్సరాది



- తె.ర

ఇంతకూ భారతీయులకు పండుగలకు కొదవ లేదు. కొన్ని దేశ వ్యాపితమైనవైతే కొన్ని ప్రాంతాలను బట్టి మారుతుంటాయి. ఉత్తరాదిని ధూం ధాంగా జరిగే పండుగలు కొన్ని దక్షిణాదిన మరోలా జరుగుతాయి. దక్షిణాదిన కూడా రాష్ట్రాల వారీగా మారేవీ వుంటాయి. అలా చూస్తే తెలుగు కన్నడ మహారాష్ట్ర ప్రాంతాల వారికి పరిమితమైన పండుగ ఉగాది. తెలుగు సంవత్సరం మొదలయ్యే రోజు గనక ఇలా అంటున్నారు గాని కన్నడిగులు, మహారాష్ట్రులు యుగాది అంటారు. యుగం అంటే ఇప్పుడు రకరకాల అర్థాలలో వాడుతున్నా వాస్తవానికి యుగం అంటేనే సంవత్సరం అని కాలానికి సంబంధించిన ఒక లెక్క అని అంటారు. అలా కొత్త ఏడాది మొదలవుతుంది గనక ఉగాది. ఇంతకూ మొదలయ్యే ఏడాది అచ్చంగా తెలుగుదేనా అంటే చెప్పడం కష్టం. ఆ పేర్లన్నీ సంస్కృతంలోనే వుంటాయి. ఒక విధంగా చెప్పాలంటే సంప్రదాయాల ప్రకారం అనుసరించే సంవత్సరం అని మాత్రమే దీన్ని తీసుకోవాలి. వాస్తవం చెప్పాలంటే ఈ సంప్రదాయ సంవత్సరాలను కూడా కేవలం భక్తి విశ్వాసాల అమలుకోసం ఇంకా చెప్పాలంటే ముహూర్తాలు వగైరా చూసుకోవడం కోసం మాత్రమే వినియోగిస్తున్నారు.

కాలం తెచ్చిన మార్పు

మిగిలిన పండుగలన్నీ పురాణాలతో ముడిపడినవి. ఉగాది మాత్రం కాలానికి సంబంధించింది గనక శాస్త్రీయమైందని అంటుంటారు. సంవత్సరం మొదలవడం, కాలం గురించిన లెక్కలు వుంటాయి గనక ఇది నిజమే అనుకోవచ్చు. కాని వాస్తవంలో ఏ పండుగ కన్నా ఎక్కువగా ఉగాదిలోనే కాలం తెచ్చిన మార్పులు బాగా తెలుస్తాయి. ఎక్కడిదాకానో ఎందుకు? జనవరి 1న హ్యాపీ న్యూ ఇయర్ అంటూ జరిగే హడావుడి ఉగాది రోజున వుంటుందా? ఎందుకుండదంటే ఇది దైనందిన జీవిత వ్యవహారాలలో ఉపయోగించడం లేదు గనక. లావాదేవీలు, ఉద్యోగ వ్యాపార పాలనా వ్యవహారాలు అన్ని ఇంగ్లీషు క్యాలెండర్ ప్రకారమే నడుస్తుంటాయి. ప్రపంచమంతటా అమలవుతున్న కాలం అదే. మనమూ దాన్ని బట్టే ఆలోచిస్తుంటాము. ప్రణాళికలు వేసుకుంటాము. మార్చి నుంచి జూన్ వరకూ పరీక్షలు వగైరా వుంటాయి, మార్చి 31 కి వాణిజ్య సంవత్సరం పూర్తవుతుంది..ఇలా..అనేకం వున్నాయి.ఇందులో ఏదీ తెలుగు ఏడాది లెక్క ప్రకారం జరగదు. పత్రికలు కూడా ఈ ప్రకారమే వస్తాయి. కాకపోతే ఈ మధ్యనే తిథి వారాలు రాహుకాలం వగైరా కూడా వేస్తున్నారు. కాని వీటిని బట్టి ఒక రోజు పత్రికను మనం గుర్తించలేము. తేదీని బట్టి పట్టుకోవలసిందే. ఇదే కాలం తెచ్చిన మార్పు.

ప్రకృతి పరిణామం

నెలలు సంవత్సరాలు మాత్రమే కాదు. ప్రకృతి పరంగానూ అనేక మార్పులు వచ్చాయి. పల్లె జీవితంతో ముడిపడిన కాలగణన ఇప్పుడు వూసుల్లోనూ కవితల్లోనూ మాత్రమే మిగిలి పోయింది. ఉగాది అంటేనే మామిడి చిగుళ్ల కోకిల కూతలు వగైరా వగైరా మదిలో మెదులుతాయి. కవితలూ పాటలన్నిటా అవే ప్రత్యక్షమవుతుంటాయి. దేవులపల్లి కృష్ణశాస్త్రి లాంటి వారు అచ్చంగా చిగుళ్ల కోయిలల చుట్టూనే అనేక పాటలు కట్టారు. సంప్రదాయ కవులైతే ఉగాది వూహ రాగానే పద్యాలు గుమ్మరించి వదులుతారు. అందులో అతి ప్రధానమైంది వసంత రుతు వర్ణన. వసంతం అనగానే వలపుల తలపులు గుప్పుమంటాయి. కాని ఇప్పుడు మారిన పర్యావరణంలో

'అవునూ! ఇది ఏ నెల?!' అని ఎవరైనా ఉన్నపళాన అడిగితే! 'అహా... ఆ మాత్రం చెప్పలేమా?' అనిపిస్తుంది. 'ఏప్రిల్' అని కూడా చెప్పేస్తాం గబుక్కున. 'అలా కాదు. తెలుగు నెలల్లో చెప్పాలి!' అంటే మాత్రం సుదీర్ఘంగా ఆలోచిస్తాం. ఎంతటి సనాతనులైనా ఠక్కున చెప్పలేరు మరి.. ఎందుకంటే మనం ఇంగ్లీషు కాలంలో జీవిస్తున్నాం గనక... అయినా తెలుగు సంవత్సరాదిని సూచించే పండుగ చేసుకుంటాం. అదే ఉగాది.



చిన్నకథ

వ్యామోహం



ఉషోదయా ఇంగ్లీషు మీడియం స్కూలు అంటే చాలా మంచి పేరున్న స్కూలు. అందులో ప్రముఖుల పిల్లలు, సంపన్నుల పిల్లలు వేలకు వేలు డొనేషన్లు, టర్మ్ ఫీజులు కట్టి చదువుకుంటారు. తమ స్థాయికి ఏమాత్రం అందనిదైనా మధ్యతరగతి, బీదకుటుంబాల తల్లిదండ్రులు కూడా కష్టాలు పడుతూనే తమ పిల్లల్ని అందులో చదివిస్తుంటారు. ఆ కోవకి చెందినవారే రమణి, ప్రసాదు. తమ చిన్నారి భవిష్యత్తు బాగుండాలని, పునాది బాగుంటే భవనం ఆకాశమంత ఎత్తైనా కట్టొచ్చని అపరిమితమైన విశ్వాసంతో ఆ స్కూల్లో చేర్పించారు. ఇక అందులో చేర్పించినప్పటి నుండి రమణి కట్టు, బొట్టులో కొద్దికొద్ది మార్పులు చోటుచేసుకున్నాయి. ఉన్నంతలో కాస్త ఖరీదైన చీర, దానికి తగిన అన్ని మ్యాచింగ్‌లు, మొహానికి కాస్త మేకప్పు క్రమక్రమంగా అలవాటయ్యాయి. లంచ్‌బాక్సులో కేవలం అన్నం, కూరలే కాక కొన్ని కొత్తకొత్త వెరైటీలు చేరుతున్నాయి. ఇదంతా తమ లేమితనం బయటపడకూదనే. మిగిలినవారి నుండి వేరు చేయకూడదనే తాపత్రయం రోజు రోజుకీ పెరగటం వల్లే ఇంతకు ముందు లేని ఆరాటం, ఆర్భాటం రమణిలో మొదలైంది. స్కూలుకి చేరి చిన్నారికి అన్నం తినిపించింది. అక్కడ కాలుస్తున్న మొక్కజొన్న కంకి కావాలని చిన్నారి అడిగితే కొనివ్వకుండా అందరి పిల్లల్లాగే తను కూడా ఫ్రూట్సే తినాలని ఆపిల్ తినిపించింది. బెల్ కొట్టడంతో కూతుర్ని క్లాసురూంలో కూర్చోబెట్టి ఇంటిదారి పట్టింది. నిజానికి మొక్కజొన్న కంకే కాదు, ఆ పక్కనే ఉన్న చిల్లరకొట్టు కాంతమ్మ దగ్గర ఏది కొనివ్వాలన్నా నామోషీగా ఫీలవుతోంది. అందుకే ఆ కొట్లో ఎప్పుడూ అడుగు కూడా పెట్టదు.

◆◆◆

సాయంత్రం నాలుగు గంటలకు ప్రసాదు ఫోన్‌చేసి తనకు ఆలస్యమౌతుందని, చిన్నారిని స్కూల్‌నుండి తీసుకురమ్మని చెప్పడంతో తప్పదన్నట్లు బయల్దేరింది. వర్షం వచ్చేట్టుండడంతో గోడకున్న గొడుగు విప్పి చూసింది. గొడుగు నిండా రంధ్రాలే. ఇక గొడుగు లేకుండానే స్కూల్‌కి చేరింది. తను వెళ్లేసరికి పిల్లలు నెమ్మదిగా వరుసలో నిలబడి బయటికి వస్తున్నారు. త్వరగా ఇల్లు చేరాలని తను చాలా ఆత్రపడుతుంది. కానీ ఒక్కో చినుకు రాలడం మొదలైంది. మధ్యమధ్యలో గాలులు వీస్తుండడంతో అంతలోనే వర్షం పెద్దదైంది. వర్షంలో తడిస్తే జలుబో, జ్వరమో తగులుకుంటే అదనపు ఖర్చని భయపడుతూ కాంతమ్మ కొట్టు దగ్గరికి చేరింది. కొట్టు పెద్దది కాకపోయినా ముగ్గురు మనుషులు ఫ్రీగా కూర్చునేంత చోటుతో పర్వాలేదనిపించింది. రోజూ దూరంగా ఉండి గమనించడమే కానీ ఎప్పుడూ అందులోకి వెళ్లలేదు. అందుకే కొంత పరిశీలనగా చుట్టూ పరికించసాగింది. కొట్టులో కాంతమ్మ భర్త చల్లారిపోతున్న బొగ్గులను రాజేస్తున్నాడు. ఆ వేడికి చేతులు చాపుతూ భుజాల చుట్టూ కొంగు కప్పుకుని మరొక పెద్దావిడ చిన్న స్టూలుమీద కూర్చుంది. ఆమె కట్టిన చీర అంత ఖరీదైనది కాదు కానీ సంప్రదాయబద్ధంగా ఉండడం వల్ల హుందాగా ఉంది. ఒకటి, రెండు సార్లు ఆమెని చూసిన గుర్తు.

"ఏమిటమ్మా! మీరీమధ్య రావడమే మానేశారు? చాలా రోజులయింది చూసి" అంది కాంతమ్మ. తన ప్రమేయం లేకుండానే ఆ మాటలు రమణి చెవిలోకి చేరుతున్నాయి.

"అవును కాంతమ్మా! మావాడు హైదరాబాద్ బదిలీ అయినప్పటి నుండి రావడం వీలు కావడం లేదు. పెద్ద బంగళాలో నివాసం. వాడంతట వాడే కుదుర్చుకున్న జోడీ. ఆ పిల్లా మంచిదేలే. ఎప్పుడూ ఉల్లాసంగా ఉండి నాపట్ల కూడా చాలా ఆదరంగా ఉంటుంది. వచ్చిన చిక్కల్లా ఇద్దరూ ఎవరి పనులకు వారు వెళ్తారు. అంతపెద్ద బంగళాలో ఒంటరిదాన్నైపోతున్నాను. మొదటినుండీ ఒంటరిగా ఉండడం అలవాటు లేని ప్రాణమాయె. ఓ నాలుగు రోజులు నీకు చదువు చెప్పించిన ఊరికి వెళ్లొస్తానంటే వాడు చిన్నబుచ్చుకుంటాడు. వాడిని చిన్నప్పుడు కాయకష్టం చేసి, మట్టి పిసికి చదివించామే కానీ ఏనాడన్నా ఈ ప్రైవేటు స్కూలు పిల్లల తల్లుల్లాగ రకరకాల వంటలతో వాడికి తినిపించానా? కరువులకు, అప్పులకు ఊర్లోని భూమంతా కర్పూరమైపోతే మిగిలిన దానితో ఈ పట్నమొచ్చి ఇట్ల కొట్టుపెట్టి, పిలగాడు ఆగమైతాండని సర్కారీ బళ్లోకి తోలాను. బళ్లో పెట్టే బువ్వతిని నాలుగక్షరాలు నేర్చుకున్నాడు. వాళ్ల వీళ్ల సాయంతో, పట్టుదలతో వాడికి వాడే చదువుకున్నాడు. వాడి తోటోళ్లు అన్నం బాక్సులో ఎగ్‌ఫ్రైలు అవీ ఇవీ తింటాంటే వీడు కంకి ఒలుచుకుని ఏ చెట్టుకిందనో నిలబడి తినేవాడు. అప్పుడు నాకు చాలా బాధయ్యేది. ఒక్కదైనందుకైనా వాడి చిన్న చిన్న సరదాలు కూడా తీర్చకపోతిని. కనీసం ఇప్పుడన్నా వాణ్ని బాధపెట్టొద్దని కొంచెం ఒంటరితనంతో కష్టమైనా ఆన్నే ఉంటన్నా" పెద్దావిడ అంది. మధ్యమధ్యలో కంకి కాలుతున్న చిటపటలు రమణికి స్పష్టంగా వినపడుతున్నాయి.

"అమ్మా! నీకష్టం తీరింది. ఇక నువ్వు సంతోషంగా ఆ బాబుకాన్నే ఉండి, నీ బాధలన్నీ మర్చిపో. ఈ కొట్టు మాకిచ్చినందుకు నిన్నెప్పుడూ గుర్తు చేసుకుంటున్నాం" అంది కాంతమ్మ.

"కాంతమ్మా! నేనిచ్చిన ఈ కొట్టును పదిలంగా, కూలిపోకుండా చూసుకునే బాధ్యత నీదే. ఎందుకంటే మా ఆయన హఠాత్తుగా చనిపోయాడు. ఆయనతో నా కష్టసుఖాల జ్ఞాపకాలకు ఆనవాలు అయిన ఈ దుకాణాన్ని విడిచిపెట్టలేక అమ్మకుండ నీకిచ్చిన. నేనున్నంత వరకు ఈ గుర్తులు చెరిగిపోకుండా కాపాడితే అదే పదివేలు" అంది పెద్దావిడ.

చీరలోనూ, భాషలోనూ లేని హుందాతనం ఆమెకు ఎలా వచ్చిందో రమణికి అర్థమవసాగింది. దూరంగా హారన్ కొడుతూ వచ్చిన అంబాసిడర్ కారు కొట్టు ముందాగింది. అందులో నుండి డ్రైవర్ దిగి "అమ్మా! కలెక్టర్ బాబుగారు మిమ్మల్ని తీసుకురమ్మన్నారు" అన్నాడు ఎంతో వినయంగా. "అలాగే నాయనా" అంటూ వాళ్ల దగ్గర సెలవు తీసుకుని వచ్చి కారులో కూర్చుంది. కారు కదిలింది. అది కనుమరుగవుతున్న కొద్దీ రమణిలోని భేషజం కనుమరుగవసాగింది.

"ఏందయ్యా! ఆ అమ్మ గంతసేపు ఈడ కూర్చుంటే ఉలుకూ పలుకూ లేకుండున్నావ్. ఒక్క మాటన్నా పలుకకపోతివి. ఏమనుకుంటది?" అనుకుంట మరోకంకిని నిప్పులమీదికి చేర్చింది కాంతమ్మ. "ఏం మాట్లాడమంటావే. మునుపటి లెక్కన్నే ఈ బడిముందర కంకులు కాల్చి అమ్మిన లచ్చుమమ్మనా ఆమె? ఇప్పుడు పెద్ద కలెక్టరుకు తల్లి ఆ మాలచ్చిమి. ఏం మాట్లాడాల్నో, ఎట్లా మాట్లాడాల్నో తెల్వక మీ మాటలు ఇనుకుంట ఉన్నాగానీ ఆ అమ్మతోటి మాట్లాడవద్దని గాదె. ఎంత మంచిది కాకుంటే ఈ దుకాణాన్ని, ఆ సర్కారు బడిని వీలైనప్పుడల్లా అభిమానంతో వచ్చి చూసి వెళ్తుంటది చెప్పు. పిల్లల భవిష్యత్తు పెద్ద బళ్లకి తోలితేనే పెద్ద చదువులొచ్చి బాగుంటాయినే మధ్య తరగతి, బీద తల్లిదండ్రులకు లచ్చుమమ్మ తల్లి ఓ కనువిప్పు లాంటిదే" అని ఆయన మామూలుగానే అన్నా రమణికి మాత్రం తనలాంటి వాళ్లనుద్దేశించి అన్నట్లుగానే తోచింది. కొట్టుమీది రేకులు ఏటవాలుగా ఉండి వర్షపు నీరు... చుక్కలు చుక్కలుగా తలమీద పడి ముఖం మీదకు జారి ఆమె పైపై మేకప్పును పూర్తిగా తుడిచివేశాయి. ఆనీళ్ల తడికి చిన్నారి సన్నగా వణుకుతూ కొంగును మరింత గట్టిగా హత్తుకుంటుంది. రమణి ఇక నిలబడలేక కొట్టులోపలికి వెళ్లి తనని తాను పరిచయం చేసుకుని గొడుగు అడిగి తీసుకుంది. చిన్నారి కంకినే ఆశగా చూస్తుండడం కాంతమ్మ గమనించింది. ఆప్యాయంగా కంకిని చిన్నారికి ఇవ్వడంతో దానికి వెలకట్టలేక కళ్లతోనే కృతజ్ఞతలు చెప్పుకుంది. ఆ పెద్దావిడ గతం, ఆమె కొడుకు చదువుల్లో సాధించిన విజయం తన కళ్లముందు కదలాడుతుంటే తాము చిన్నారి చదువుకోసం కాన్వెంట్, ప్రయివేటు స్కూళ్ల పట్ల పెంచుకున్న వ్యామోహాన్నంతా కురుస్తున్న వర్షపు నీరు పూర్తిగా కడిగేసినట్లు అనిపించింది. చదువుల్లోని మర్మమెల్ల తెలుసుకున్న దానిలా చిన్నారిని ఆప్యాయంగా భుజం తడుతూ ఇంటికి చేరింది.

- రావుల కిరణ్మయి

అధ్యయనం చేయాల్సిన ఆత్మకథ

"తన గురించి, తన కాలాన్ని గురించి, రాసేవాడొక్కడే సర్వ ప్రజల్ని గురించి, సర్వకాలాల్ని గురించి, రాసినవాడుగా గుర్తింపు పొందుతాడు" అంటాడు పి.బి.షెల్లీ. డాక్టర్‌గా, లాయర్‌గా స్వాతంత్ర్య సమరయోధునిగా, సాయుధ రైతాంగ తెలంగాణ పోరాటంలో పాల్గొన్న వ్యక్తిగా, నైజాం నవాబు పాలనకు, గ్రామంలో జాగీర్దార్లు, జమీందార్లు, దొరల దౌర్జన్యాలకు, పటేలు, పట్వారీల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులు రాధాకృష్ణ. పి.ఎస్. గారి లాగే పేరు చివర 'రెడ్డి' (కులం) తోకల్ని తొలగించుకొన్న రాధాకృష్ణ అభినందనీయులు. 'బాంచన్ నీ కాల్మొక్తా' అనే వెట్టి చాకిరీ సంస్కృతిపై తిరుగుబాటు జెండా ఎగరేసిన ధీరోదాత్తుడు రాధాకృష్ణ. నల్లగొండ జిల్లాలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకుల సరసన వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో బందూకు చేత బట్టి రజాకార్లను దునుమాడారు. హైదరాబాద్ విమోచనోద్యమంలో విప్లవయోధునిగా కదం తొక్కారు. వారి కుటుంబ త్యాగాలు అమ్యూలమైనవి. భారత రాష్ట్రపతి సత్కారం పొందారు. జానెడు పొట్ట కోసం, హైదరాబాద్‌లో మొజంజాహీ మార్కెట్టులో కాలిబాట మీద తిష్ట వేసి బత్తాయి, అరటిపండ్లు, పల్లీకాయలు అమ్ముకున్న వ్యక్తి... తెలంగాణా పోరాటయోధుడన్న విషయం ఆశ్చర్యం కల్గిస్తుంది. ఆలీగఢ్ మెట్రిక్ పాస్ అయ్యాక.. ఆర్.ఎం.పీ. పరీక్ష పాసై ప్రజావైద్యశాలకు శ్రీకారం చట్టారు. పి.యూసీ, బియ్యే, బియ్యీడీ, ఎమ్మే, ఎంఈడి పరీక్షలు పాస్ కావడం ఉపాధ్యాయుడి స్థాయి నుండి లెక్చరర్ దాకా కళాశాల స్థాయికి ఎదగడం గొప్ప విషయం. హిందూ మత ప్రభావం, ఆర్యసమాజం, పండిత నరేంద్రదేవ్ గారి సాహచర్యం, గాంధీ టోపీలతో వాలంటీర్ల శిక్షణ, ఆంధ్రమహాసభలు, తొలి నాటి మజిలీలు.. బాగానే వున్నాయి. కానీ "1948 సెప్టెంబర్ హైదరాబాద్ సంస్థానం మీద భారత ప్రభుత్వం పోలీస్ యాక్షన్ జరిపిన తర్వాత పొట్ట చేత పట్టుకుని హైదరాబాద్ చేరుకున్నాం (పేజీ.98), డా॥ పండిట్ రావు పళనీట్కర్ గారి క్లినిక్‌లో 1949 మార్చి నుండి 1954 డిసెంబర్ దాకా 5 సంవత్సరాల పాటు కాంపౌండర్‌గా పనిచేశాను (పేజీ.105), పోలీస్ యాక్షన్ తరువాత కమ్యూనిస్టుపార్టీలో ఒక సెక్షన్ తెల్లజెండా ఎత్తింది. 1952 దాకా పోరాటం తప్పు అని వాదించింది. వాదిస్తోంది." ఆ నాటి విషయాలను రాధాకృష్ణ కాస్త విపులంగా రాస్తే బాగుండేది. "రాజీవ్ నూతన విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టి.. అనేక సంస్కరణలు తెచ్చారు (పేజీ.129) ఫించను, రైల్వే పాస్ (పేజీ.132)" విషయాలు మామూలే కదా. గవర్నర్లు, రాష్ట్రపతి ఫోటోలు సత్కారాలు.. సీరియస్‌నెస్‌ను తగ్గిస్తాయి. అధ్యయనం చేయాల్సిన ఆత్మకథే.

ఏటికి ఎదురీత, రచన: డా॥ కొండవీటి రాధాకృష్ణ, పేజీలు: 170, వెల: 100/-రూ, ప్రతులకు : కె. రాధాకృష్ణ, ఇంటినెం. 22-58, సరస్వతి నగర్, గడ్డి అన్నారం, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-60, ఫోన్ :24146650.

-తంగిరాల

కొత్త పుస్తకాలు

ప్రేమాభిమానాలు

చలపాక ప్రకాష్ కవిగా, రచయితగా, రమ్యభారతి త్రైమాసిక పత్రిక సంపాదకులు, ప్రచురణకర్తగా పరిచితులే. ఆయన కలంనుంచి వెలువడిన కథల సంపుటే 'ప్రేమాభిమానాలు'. ఇందులో మొత్తం 17 కథలున్నాయి. ఇవి మన చుట్టూ వున్న సామాన్య జీవితాన్ని చిత్రించి ఈనాటి సామాన్యుల జీవితంలోని సమస్యలను, కడగండ్లను, కన్నీళ్లను, చిన్న చిన్న ఆనందాలను, ఘనీభవించిన అసంతృప్తినీ కళ్లకు కడతాయి. ఒక్కొక్క కథ ఒక్కొక్క జీవిత శకలం. ఆడపిల్ల అరిష్టమని, భారమని పురిట్లోనే నిర్దాక్షిణ్యంగా వదిలేస్తాడు తండ్రి. కొడుకుల నిరాదరణకు లోనై వృద్ధాశ్రమంలో చేరడానికి వచ్చిన ఆ తండ్రికి తను పురిట్లో వదిలేసిన కూతురే అవసాన దశలో 'ఆసరా' కల్పిస్తుంది. ఆప్యాయతను పంచుతుంది. ఈజీ మనీ కోసమో, తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనుకునే వాళ్లే బోగస్ ఫైనాన్స్ కంపెనీల్లో డబ్బు పెట్టి ఎలా మోసపోతున్నారో చెప్పే కథ చైతన్యం రావాలి'. బోగస్ కంపెనీల వలలో పడొద్దంటూ ఈ కథ హెచ్చరిస్తుంది. ఓపిక ఉన్నన్ని రోజులు రెక్కల కష్టాన్ని నమ్ముకుంటే చివరి దశలో మరొకరి (బిడ్డల మీదనైనా సరే) ఆధార పడాల్సిన అవసరం రాదని వీర రాఘవులు పాత్ర ద్వారా 'రిటైర్‌మెంట్' కథలో వివరించారు. 'ప్రేమాభిమానాలు, ఈకాలం పిల్లలు' కథల్లో నేటి యువత పెద్దవాళ్ల మాటల్ని తేలిగ్గా తీసిపారేసే ధోరణి కనిపిస్తుంది. 'ఎవరదీ' కథలో దయ్యాలు, ఆత్మలు ఇంకా వున్నాయనే నమ్మకంలో యస్.ఐ హర్షవర్ధన్ స్నేహ ఆత్మకి నచ్చు చెప్పడం మూఢనమ్మకంగా కనిపిస్తుంది. రచయిత తన ఊహలకు అక్షర రూపాన్నిస్తే ఎలా ఉంటుందో 'ఎక్కడుందీ రక్షణ, హతవిధీ, రక్షణ కవచం, పసిపాపకే మాటలొస్తే...' కథల ద్వారా తెలిపారు. 'లోకపు రీతి' కథలో ఆధునిక భావాలతో కట్నం తీసుకోకుండా పెళ్లి చేసుకుందామనుకున్న యువకునికి ఎదురైన (పరాభవం) పరిస్థితి ఔరా! అనిపిస్తుంది.

ప్రేమాభిమానాలు (కథల సంపుటి), చలపాక ప్రకాష్, పేజీలు : 104, వెల : 50/-, ప్రతులకు : కృష్ణప్రియ, 1-4/3-36, సంజయ్‌గాంధీ కాలనీ, విద్యాధర పురం, విజయవాడ - 500012. మరియు విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు.

- మల్లేశ్వరి

సారాంశం

ప్రాచీన భారతదేశ చరిత్ర, సంస్కృతి తాత్విక చింతన

డా॥ మాడభూషి భావనాచార్యులు

వ్యాసావళి

పేజీలు : 128, వెల : 100/-

ప్రతులకు :

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు.



చూద్దామా

మహాబలేశ్వర్ వెళ్లే ఘాట్‌రోడ్డు

మహాబలేశ్వర్ లో సరస్సు, స్ట్రాబెర్రీలు...

మరాఠా కోటలు... గుడి గోపురాలు...

ఛత్రపతి శివాజీ పౌరుషానికి పెట్టింది పేరు. ఆయన జయించిన రాజ్యాలు, కట్టించిన కోటలు వందల్లో ఉన్నాయి. ఇందులో ఎక్కువగా మహారాష్ట్రలో ఉంటే కొన్ని ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళలోనూ ఉన్నాయి. అవన్నీ మనం చూడలేకపోవచ్చు. అయితే శివాజీ ఉనికినీ, పరాక్రమాన్ని కళ్లకు కట్టే కోటలూ కొన్నింటిని మనం నేటికీ తిలకించవచ్చు. కోటల్నే కాదు అప్పట్లో ఆయన ఆరాధించిన ఆలయాల్నీ చూడొచ్చు.

పన్హాల్‌గఢ్...

సహ్యాద్రి పర్వత శ్రేణుల్లోని పన్హాల్‌గఢ్ కోట కొల్హాపూర్‌కి 22 కిలోమీటర్ల దూరంలో ఉంది. 1651లో శివాజీ పన్హాల్‌గఢ్ కోటను జయించాడు. ఇక్కడి అందాలకు ఛత్రపతికి చాలాబాగా నచ్చేశాయి. అందుకే తన రాజ్యాన్నంతటినీ కొన్ని రోజులు ఈ కోటనుండి కూడా పరిపాలించాడట. ఆ సమయంలోనే కోటను నిర్మించాడట. ఈ కోట పైనుండి చూస్తే దూరంగా ఉన్న కొండలూ, లోయలూ పచ్చగా కన్నులపండుగ్గా ఉంటుంది. ఇక్కడున్న అంబాబాయి మందిరంలోని దేవిని శివాజీ రోజూ పూజించేవాడట.

రత్నగిరి కోట

తర్వాత చూడాల్సిన ప్రదేశం రత్నగిరి కోట. ఇది సముద్రతీరంలో పన్హాల్‌గఢ్ కోటకు 115 కిలోమీటర్ల దూరంలో ఉంది. పన్హాల్‌గఢ్ నుండి రత్నగిరి కోటకు చేరుకోడానికి రెండు గంటలు పడుతుంది. సముద్రతీరాన చిన్న కొండమీద ఉందీకోట. గుర్రపు నాడాలా 1.3 కిలోమీటర్ల పొడవున్న ఈకోటను బీజాపూర్ రాజులు కట్టించారు. అయితే 1670లో ఛత్రపతి శివాజీ వశపరుచుకుని ఈ కోటను శత్రుదుర్భేద్యంగా పునర్నిర్మించి చాలాకాలం పాటు ఇక్కడ్నుంచే తన విశాల సామ్రాజ్యాన్ని పాలించాడట. కోట దిగువ భాగంలో భగవతీ మందిరం ఉంది. ఇందులో శిల్పకళా సంపదని చూసి తీరాల్సిందే. కోట మీదినుండి చూస్తుంటే స్వచ్ఛమైన నీటిలో తెల్లని సన్న ఇసుక మెరిసిపోతూ కనిపిస్తుంది. ఇక రత్నగిరి బీచ్‌కి వచ్చిన పర్యాటకులు ఉదయం సాయంకాలాలు అక్కడ్నుండి కాలు కదపలేరు. ఎందుకంటే అక్కడ కనిపించే సూర్యాస్తమయం అంత అద్భుతంగా ఉంటుంది. ఆ సుందర దృశ్యాన్ని చూడాల్సిందే కానీ మాటల్లో వర్ణించలేం.

లోకమాన్య బాలగంగాధర్ తిలక్ స్వస్థలం రత్నగిరే. ఇక్కడున్న ఆయన ఇంటిని మ్యూజియంగా మార్చేశారు. ఇక్కడ ఆయన జీవిత విశేషాలు ఛాయాచిత్రాల రూపంలో దర్శనమిస్తాయి. స్వాతంత్ర్య సమర ఘట్టాల్ని చూస్తూ ఎంతో ఉత్తేజితులమవుతాం.

కొల్హాపూర్‌లో...

ఇక్కడ చూడదగ్గ ముఖ్యమైన ప్రదేశం మహాలక్ష్మీ ఆలయం. ఈ ఆలయంలో దేవత శివాజీకి అత్యంత ప్రీతి పాత్రమైన అమ్మవారు. ఇది శక్తిపీఠాల్లో ఒకటిగా పేరొందింది. కొల్హాసురుడనే రాక్షసుణ్ని శక్తి స్వరూపిణి శ్రీమహాలక్ష్మి అమ్మవారు కరవీర అన్న ప్రదేశంలో సంహరించిందట. కాలక్రమంలో కొల్హాపూర్‌గా రూపాంతరం చెందింది. ప్రస్తుతం కొల్హాపూర్ పట్టణంగా పిలవబడుతోంది. ఈ ఆలయాన్ని ఏడో శతాబ్దానికి చెందిన చాళుక్యరాజు కర్ణదేవ కట్టించాడట. ప్రస్తుతం ఉన్న ఆలయాన్ని మాత్రం 18వ శతాబ్దంలో మరాఠాలు పునర్నిర్మించారు. అప్పటి నుండి నిత్యపూజలు చేసేవారు. ఈ ఆలయ గోపురాలపై శిల్పకళ చాళుక్యశైలినే ప్రతిబింబిస్తుంది. శివాజీ తర్వాత గద్దెనెక్కిన వారసులు ఈ పట్టణాన్నే రాజధానిగా చేసుకుని పాలించారు. ఇప్పటికీ రాజ్వాడ్‌లోని పాతభవనంలో ఆ వంశీకులు నివసిస్తున్నారు. ఆ భవనంలోని



పన్హాల్‌గఢ్‌లో శివాజీ విగ్రహం



రత్నగిరి కోట...



మహాబలేశ్వర్ లో ఓ దృశ్యం....

జీవావరణంలో వసంతం అంతగా కనిపించేది లేదు, కనిపించినా పట్టించుకునేదీ లేదు. దాదాపు 70 ఏళ్ల కిందటే అత్యాధునిక కవి పఠాభి రుతువులు మారుతున్న వైనాన్ని అక్షరీకరించారు. చెల్లారామ్స్ అడ్వర్టయిజ్‌మెంట్‌ను బట్టి పండుగలు తెలుస్తున్నాయని, చైనా బజార్(చెన్నయ్)పై చంద్రుడు వేళ్లాడుతున్నాడని రాశారు. ఇన్ని దశాబ్దాల్లోనూ పరిస్థితి మరింతగా మారిపోయింది. ఇప్పుడు రుతు పరిణామం గమనించేందుకు పిల్లలకు అవకాశమే లేదు, అవధానమూ లేదు.

వసంత కాలం వచ్చేనోచ్!

వసంతం అనగానే యువతీ యువకుల సరాగాలు సరస సంరంభాలు పాత కావ్యాల్లో పరుచుకుని వుంటాయి. ఇప్పటికీ హోలీ వేడుకలు తప్పిస్తే ఆ వసంత శోభకు ఏ స్థానమూ వుండటం లేదు. అలా అని జీవితంలో ప్రేమ శృంగార రసాలు తగ్గు ముఖం పట్టాయా అంటే అదీ తప్పే. వాలంటైన్స్ డేలు ఆ స్థానాన్ని అలవోకగా ఆక్రమించేశాయి. వాలంటైన్స్ డే కార్డులు వేడుకల హంగామా ముందు వసంత ఉత్సవాలు కనిపించకుండా పోయాయి. అసలు ప్రేమ అనే మాట విలువ కోల్పోయి లవ్ అన్నదే దాని సార్వత్రిక భాషాతీత వ్యక్తీకరణగా స్థిరపడింది. ఇది సామాజిక కోణం కాగా మరో వైపునుంచి చూస్తే ప్రకృతి పరంగానూ పట్టణీకరణ మొక్కలు, పూలు, వనాలకు చోటు లేకుండా చేసింది. అంతస్తులపై అంతస్తులుగా కొలువు తీరిన అపార్ట్‌మెంట్ సంస్కృతిలో మొక్కలు కనిపించే అవకాశమే మృగ్యం. ఇలాంటప్పుడు కొత్త చిగుళ్లను వూహల్లో తప్ప వాస్తవంలో చూడగలిగే అవకాశం కొద్ది మంది వృక్ష ప్రేమికులకే పరిమితమై పోయింది. కొత్త చిగురు అలా వుంచితే కొత్త కుండలో నీళ్లు .. నీటి బాటిళ్ల రోజుల్లో కనుమరుగవుతున్న స్థితి. ఇలా అనేక రీతుల్లో ఉగాది వూసులు వూసులుగానే మిగిలిపోవడం కద్దు.

కానరాని కోయిలలు...

కోయిల పాటకు పర్యాయపదం కాని ఇంటింటా అల్లుకుపోయిన టీవీ నెట్ వర్క్‌లలో పాటల సంస్కృతి ఎంత పెరిగినా కృత్రిమ వాయిద్యాలు తప్ప కోయిలల కుహూ రావాల వంటివాటికి చోటు వుండటమే లేదు. ఇది కూడా పెద్ద విచిత్రంగా అనిపిస్తుంది. పాటలు పాడటం, ఆడియో వీడియోలు కొనడం వినడం, వాహనాల్లోనూ రణగొణధ్వనులు చేయడం అన్నీ పెరిగాయి. కాని ప్రకృతి సహజమైన పక్షులు కిలకిల రావాలు, కోయిలు కుహూ రవాలు మాత్రం మన చెవికెక్కడం లేదు. ఇప్పటి వరకూ మనం చెప్పుకున్న చిగుళ్లనూ కోయిలనూ కలిపి పోతనామాత్యుడు భాగవతంలో 'మందార మకరంద మాధుర్యమున దేలు కోయిల చేరునే కుటజములకు' అని పద్యం కట్టాడు. పద్యం మిగిలింది గాని భావం మిగల్లేదు. కృష్ణ శాస్త్రి గారి పాటల్లోనైతే ఎప్పుడూ చిగుళ్లు, కోయిలలు, సెలయేళ్లు వంటివి పలకరిస్తూనే వుంటాయి. 'మావి చిగురు తినగానే కోయిల పలికేనా కోయిల గొంతు వినగానే మావి చిగురు తొడిగేనా' అని ప్రశ్నిస్తాడు. చిగురాకుల వూయలలో ఇల మరిచిన ఓ చిలుకా అనేది ఎప్పటిదో పాత పాట. "చిగురులు వేసిన కలలన్ని తలలో పూలుగా మారినవి" అని పూలరంగడు పాట మోహన్ దాస్ గొంతులో అలా నిలిచిపోయింది. 'చింత చెట్టు చిగురు చూడు, చిన్నదాని పొగరు చూడు' అన్న 'అదృష్టవంతులు' పాట జానపద బాణీలో పెద్ద హిట్టయి కూచుంది. 'చిగురేసే మొగ్గేసే సొగసంత పూత పూసె చెయ్యియినా వెయ్యవేమీ ఓ బాబూ దొర...' అనే పాట కూడా చిగురుతో ముడిపడిందే. ఇంతకు ముందే చెప్పుకున్నట్టు చిగురునూ వలపునూ కలిపి పాటలల్లడం మన సినీ కవులకు రివాజు.

పచ్చడి మాత్రం తప్పని సరి

తెలుగు వాళ్లకు ఉగాది అనగానే గుర్తుకు వచ్చేది, అందుబాటులో అలాగే కొనసాగుతున్నది ఉగాది పచ్చడి వొక్కటే! షడ్రుచుల సమ్మేళనం అని చెబుతున్నా వాస్తవంలో ఇందులోని చేదు వల్లనే దానికి ప్రత్యేకత కలుగుతున్నది. అయితే క్రమ క్రమంగా చేదు లేకుండా ఉగాది పచ్చడి చేస్తామనే వాళ్లు కూడా బయిలు దేరారు. ఆ రోజున ఇళ్లలోనూ కార్యాలయాల్లోనూ మాత్రమే గాక హోటళ్లలోనూ మెస్సులలోనూ కూడా ఉగాది పచ్చడి వడ్డించడం దాని ప్రాచుర్యాన్ని చెబుతుంది. కొత్త చింతపండు, పచ్చి మిరపకాయలు, కొత్త బెల్లం, మామిడి పిందెలు, వేప పూత, ఉప్పు కలిపితే తయారయ్యేదే ఉగాది పచ్చడి..వీటినే మధుర, ఆమ్ల (పులుపు) లవణ, కటు(కారం), తిక్త, (చేదు), కషాయం అని సంస్కృతంలో చెప్పి సంతోషించేవారుంటారు. ప్రకృతిలో కొత్తగా కాస్తున్న దినుసులను కలపడమే ఇక్కడ పరమార్థం. ఇదిగాక ఉగాది పచ్చడిలోని వివిధ దినుసుల వల్ల కలిగే ప్రయోజనాలపై కొంతమంది అదే పనిగా రాస్తుంటారు గాని అందులోనూ అతిశయోక్తి వుంటుంది. కేవలం ఆరోగ్యకారణంగా అయితే ఆ రోజునే తినాలని ఏముంటుంది? ఇంతకూ చేదు కూడా ఒక రుచే అని ఇచ్ఛాపురం జగన్నాథం నవలే రాశారు. నిజంగానే ఉగాది గురించిన ఆధునిక కవితలన్నీ ఎక్కువగా ఈ చేదు చుట్టూ పరిభ్రమిస్తుంటాయి. ఎందుకంటే ఉగాది తెలుగు సాహిత్య సాంస్కృతిక వేడుకలకు ప్రసిద్ధి. కవి సమ్మేళనాలకు పెట్టింది పేరు. ఈ సమ్మేళనాల్లో కవి శేఖరులు అరిగిపోయిన ప్రాచీన పద్ధతుల్లో కోయిలల గురించి చిగుళ్ల గురించి వినిపించి శాలువాలు కప్పించుకుని నిష్క్రమించేవారు. ఆకాశవాణి ఏటేటా ఉగాదికి జరిపే కవి సమ్మేళనాల్లో విశ్వనాథ, కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, ఆరుద్ర, దాశరథి, సినారె... ఇత్యాది పెద్ద కవుల నుంచి రేడియో వారి కటాక్షం నోచిన కుర్రకవుల వరకూ గేయాలు, వచనాలు వినిపించడం మొదలెట్టాక ఈ బాణీ మారింది. జీవితం చేదుగా మారిందనీ, కోయిలలు ఎక్కడ కనిపిస్తున్నాయని ప్రశ్నిస్తూ



కవితలు రాస్తుంటారు.

కవితల వనరు... నెనరు

అరవై నాలుగు సంవత్సరాలకూ ప్రభవ, విభవలతో మొదలెట్టి వికృత, వ్యయ, రుణ, విక్రమ,రౌద్ర, రక్తాక్షి, ప్రమోదూత, ప్రమాది ప్రజోత్పత్తి తదితర నామధేయాలుంటాయి ఇందులో కొన్ని మధురమైన పేర్లు కాగా మరికొన్ని భయానకంగానూ వుంటాయి. ప్రారంభాన్ని సూచించే ప్రభవతో మొదలై క్షయతో ముగుస్తుంది. గనక వాటితోనే కవితలు అల్లేస్తారు. వ్యయ నామ సంవత్సరం అనగానే వినియోగదారి సంస్కృతితో అచ్చంగా పోల్చేస్తారు. గడిచిపోతున్నది వికృత నామ సంవత్సరం గనక అన్ని వికృతంగా అనిశ్చితంగా వున్నాయని కూడా ఒక భాష్యం. ఇలాగే విరోధ వంటివాటిని కూడా అర్ధంతో జోడించి పాడుతుంటారు. రాక్షస నామ సంవత్సరంలో ఒకసారి శ్రీశ్రీ 'వచ్చావా రాక్షసా, రా! తెచ్చావా ద్రాక్షసారా' అని భాషనూ భావాన్ని జోడించి కట్టిన కవిత ప్రసిద్ధం.

చరిత్ర దర్శనం

అన్నట్టు చాలా దశాబ్దాల పాటు తెలుగు పత్రికలు ఉగాది నాడు విజ్ఞాన సర్వస్వాలవలె వెలువడుతుండేవి. తొలి ప్రముఖ తెలుగు దిన పత్రిక ఆంధ్ర పత్రిక ఇందుకు వరవడి పెట్టింది. దాని ఉగాది సంచికలు విజ్ఞాన కోశాలుగా మిగిలిపోయాయి. 1910లోనే ఆంధ్ర పత్రిక వ్యవస్థాపకుడైన కాశీనాథుని నాగేశ్వరరావు ఉగాది సంచికల సంప్రదాయం మొదలెట్టారు. అంటే వంద ఏళ్ల కిందటే.. వాటిపై వచ్చిన పరిశోధనా వ్యాసాలను తిరగేస్తే కాలగమనంలో మానవ ప్రస్థానం కళ్లకు కడుతుంది. ఉదాహరణకు 1919 ఉగాది సంచికలో బోల్షివిక్ విప్లవం వగైరాలను పరిచయం చేశారు. జలియన్ వాలాబాగ్ దురంతాలపై నియమించిన హంటర్ కమీషన్ అభిశంసను సుదీర్ఘంగా ప్రచురించారు. భారత ప్రభుత్వం చెన్న రాష్ట్రము పట్ల చూపుచున్న వివక్షనే చెన్న రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రుల పట్ల చూపుచున్నది అని నాటి పరిస్థితిని ప్రస్తావించి భాషా ప్రయుక్త రాష్ట్రాల అవసరాన్ని ఎలుగెత్తి చాటింది. ఇది తొంభై ఏళ్ల నాటి మాట.1944 రెండవ ప్రపంచ యుద్ధ పరిస్థితిలో సంచిక తక్కువ పేజీలతో వచ్చింది. తర్వాతి కాలంలో సుప్రసిద్ధులైన తెలుగు కవులు రచయితల తొలి అడుగుల అక్షరాలు కూడా ఈ సంచికల్లోనే చూడగలము. కాళోజీ 1946లో రాయల్ నౌకాదళ తిరుగుబాటును తన ఉగాది కవితలో జొప్పించడం చారిత్రిక ప్రాధాన్యత గల విషయం.

పల్లవి మారిన పంచాంగం

ఉగాదిలో ఏది మారినా మారకపోయినా పంచాంగ శ్రవణం మాత్రం తప్పక సాగుతుంది. కాలం మారి మీడియా పెరుగుతున్న కొద్దీ ఈ పంచాంగ పఠనం పెద్ద ప్రహసనంగా మారిపోయింది. ప్రభుత్వం అధికారికంగా రవీంద్ర భారతిలో నిర్వహించే పఠనానికి ముఖ్యమంత్రి స్వయంగా విచ్చేసి వింటారు. కనక అక్కడ పఠనం యుక్తియుక్తంగా ఏలినవారికి ఏ మాత్రం నొప్పి కలిగించకుండా మెప్పించే ఫక్కీలో నడుస్తుంది. అదే సమయంలో

పాత 'కాలం' లెక్కలు

ఖగోళ శాస్త్రంలోనూ తద్వారా కాల గణనలోనూ భారతీయులు బ్రహ్మాండమైన పరిజ్ఞానం కలిగివున్నారనేది నిర్వివాదాంశమే. వ్యవసాయ ప్రధాన మైన దేశం గనక సేద్యపు పనులు కోసం ప్రకృతిని నిరంతరం పరిశీలన చేయడం ఇప్పటికీ జరుగుతూనే వుంటుంది. అయితే ఒక దశ తర్వాత మధ్య యుగాల్లో ఈ వైజ్ఞానిక దృక్పథం కొడిగట్టి పోయింది. చాందసం పైచేయి సాధించింది. అయినా కాలానికి సంబంధించిన ప్రాచీన విశేషాలు ఇప్పటికీ ఆసక్తి గొల్పుతాయి.

తొలి నాటి పంచాంగ కర్తలు కాలాన్ని సూక్ష్మంగా విభజించారు. తృటిలో తప్పించుకున్నారనే మాట ఇప్పటికీ మనం వాడుతుంటాము. ఇంతకూ ఈ తృటి అంటే ఏమిటి? ఒక పదునైన సూటిగా వున్న సూదిని తామర పువ్వు మీద గుచ్చితే మొన ఒక రేకులో దిగి రెండవ రేకును తాకడానికి పట్టే సమయం తృటి అన్నారు. వంద తృటులు ఒక లవం. 30 లవాలు ఒక నిముషం. పాత కాలంలో నిముషం అంటే ఇప్పటి 60 నిముషాల లెక్క కాదు మరి. 27 నిముషాలను గుర్వోక్షర ఉచ్చారణకు పట్టే కాలం. పది గుర్వోక్షరాలను ఉచ్చరించడానికి పట్టే కాలం ఒక ప్రాణ కాలం.ఆరు ప్రాణాలు ఒక వినాడి. దిన్నే వికల అని కూడా పిలుస్తుంటారు. అరవై వినాడులు ఒక ఘడియ లేదా నాడి. అరవై నాడికలు ఒక రోజు. ఈ కాలం మొత్తం చూస్తే మన గడియారంలోని 24 గంటలే అవుతుంది గాని సెకన్ల ప్రసక్తి వుండదు. విభజన వేరే ప్రాతిపదికన జరుగుతుంది.

రెండుంపావు సెకన్ల కాలాన్ని తృటి అని పిలిచారు.కనురెప్పపాటు కాలం నిముషం. ఇది మరో కాల గణన. వీటి నుంచే వారాలు నెలలు సంవత్సరాలు అలా అలా విస్తరిస్తాయి.... ఇవన్నీ పండితులు పంచాంగ కర్తల లెక్కలైతే రైతులు పనివాళ్ల వృత్తి దారులు వారి వారి జీవితాలను బట్టి గడియారాలు ఏర్పాటు చేసుకున్నారు. నీడను బట్టి నీటిని బట్టి ఏర్పాటు చేసుకున్నవే నీడ గడియారం, నీటి గడియారం. వాటికి కొనసాగింపే ఇసుక గడియారం వగైరాలు. పల్లెటూరి ప్రజలు ఇంద్రధనస్సును వరద గుడి అని, గురు కొయ్యలు అని తమకు తోచిన భాషలో ఆకాశ దృశ్యాలను వర్ణించుకుని అర్థం చేసుకుంటారు. కోడి కూసే ఝాము వాళ్లకు గడియారం కన్నా మిన్న. కాలానికి అన్నిటికన్నా గొప్ప ప్రమాణం కార్యాచరణే. మానవులు పని చేయడం కోసమే సమయాన్ని తెలుసుకుంటారు. కనకనే ఉత్పత్తి పెరిగిన కొద్ది కాలానికి విలువా పెరిగింది. విజ్ఞానం అభివృద్ధి చెందిన కొద్ది సెకనులో వెయ్యో వంతును కూడా లెక్కించే సౌలభ్యం ఏర్పడింది.. కాని ఉగాది నాడు విడుదలయ్యే పంచాంగాలు మాత్రం ఈ ఆధునిక విజ్ఞాన పద్ధతిని గాక తరతరాల భారతీయ సంప్రదాయ పద్ధతినే అనుసరిస్తాయి. అందుకోసమే ఇప్పటి కాలానికి తగినట్టు బోలెడు సర్దుబాట్లు దిద్దుబాట్లు, కొన్ని రుద్దు బాట్లు.



క మ్యూనిస్టేతర ప్రతిపక్ష నేతలు తమ తమ ఆస్థానాల్లో ఈ తతంగం ఏర్పాటు చేసుకుంటారు. అక్కడా ఇదే రీతిలో నిర్వాహకానుకూలంగా సాగిపోతుంది. రాను రాను ఈ పంచాంగ శ్రవణం రాజకీయ విశ్లేషణలా .మారిపోతుంటుంది. అసమ్మతి, ప్రతిపక్షం, ఎన్నికలు వంటివి అలవోకగా చెప్పేస్తుంటారు. తర్వాత ఏం జరిగినా ఆ క్షణంలో ఆహ్వానించిన వారిని అలరించడమే ఏకైక సూత్రమని అందరికీ తెలిసినా సంప్రదాయం! వాస్తవంలో ఈ పండుగ ఇంకా వున్నదే పంచాంగం పాటింపు కోసం. పంచాంగం అంటే ఏమిటి?పంచ అంగాలు- లేదా అయిదు భాగాలు..... తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం అన్నవే అయిదు అంగాలంటారు. ఇందులో వారం నక్షత్రం ఖగోళ సంబంధమైనవైతే మిగిలినవన్నీ నమ్మకాలతో ముడిపడినవే. ఫలానా సమయంలో ఫలానా తిథి గనక ఆ సమయంలో ఫలానా పని చేస్తే కలిగే యోగం ఇలా వుంటుందని చెప్పడమన్న మాట. ఏ పని చేయాలన్నా ముందు ముహూర్తం చూసుకుని మొదలెట్టే అలవాటు ఇప్పటికీ అత్యధికులు కొనసాగిస్తుంటారు. అయితే ఇక్కడ కూడా జీవిత వాస్తవానికి తరతరాల విశ్వాసాలకు వైరుధ్యం ఎదురవుతూనే వుంటుంది. ఉదాహరణకు పరీక్షలు, ఇంటర్వ్యూలు, ఎన్నికలు ఇవేవీ ఎవరో ఒకరు అనుకున్న ప్రకారం మొదలు కావు. కాకపోతే దాన్ని మార్చలేరు గనక తమ పరిధిలో వున్న సన్నాహాలకు ముహూర్తం చూసుకోవడం చేస్తుంటారు.అలాగే ఎన్నికలు, రాజకీయాల వంటి సందర్భాలలో ఉభయ పక్షాలూ ముహూర్తాలు చూసుకుని బయిలుదేరినా ఒకరినే విజయం వరిస్తుందని తెలుసు.

పంచాంగాలు పలు విధాలు

ఉగాది సందర్భంలో వందలాది మంది విడుదల చేసే పంచాంగాలలో ఏడాది పొడుగునా వర్తించే ముహూర్త బలాలూ ప్రతికూలతలూ వగైరా వుంటాయి. అందులోనూ తేడాలు కూడా వుంటాయి. ఆఖరకు తిరుపతి, భద్రాచలం వంటి చోట పండుగలు, గ్రహణాలకు సంబంధించి అనుసరించే కాల గణనలోనే తేడాలు కనిపిస్తుంటాయి. అయితే భారతీయ ఖగోళ శాస్త్రం చాలా గొప్పది గనక గ్రహ గతులను గురించిన లెక్కలు చాలా వరకూ సరిగ్గానే నడుస్తుంటాయి. శాస్త్రబద్ధమైన ఆ అవగాహనకు తమ నమ్మకాలను జోడిస్తారు పంచాంగకర్తలు. చాలా కాలం పాటు తెలుగు పత్రికలు వీటిని పట్టించుకునేవి కావు. రాశిఫలాలు వేసే అలవాటు తర్వాత నెమ్మదిగా పెరిగింది.ఇప్పుడు చాలా పత్రికలు ఇంగ్లీషు తేదీలతో పాటు తిథి నక్షత్రాలు, ముహూర్తం వంటివన్నీ ప్రచురిస్తున్నాయి. ఇది మారుతున్న కాలంలో పునరుద్ధరణ వాద ప్రభావం అనుకోవాలి. అయితే ఇవన్నీ వున్నా ఏదైనా నిర్ణయం తీసుకోవడం మాత్రం జనవరి, ఫిబ్రవరి లెక్కలోనే జరుగుతుంది. కాకపోతే శ్రావణ మాసం, ఫల్గుణ మాసం వంటివి కొన్ని ప్రత్యేకంగా చెప్పుకుంటారు. పల్లెల్లో రైతాంగం కార్తెలను అనుసరిస్తున్నా వారి లావాదేవీలు మాత్రం మామూలు క్యాలెండరే అనుసరించడం కద్దు.

తేదీలే మారాయి!

క్యాలెండర్ వినియోగంలో ఈ మార్పు ఎక్కడి వరకూ వచ్చిందంటే ఒకప్పుడు ఉగాది ఎక్కువగా మార్చి నెలలో వచ్చేది. ఇప్పుడు అది క్రమేణా ఏప్రిల్‌కు మారిపోయింది. పర్యావరణంలో వచ్చిన మార్పులు, సూర్య గమనంలో తేడాలు ఇందుకు కారణం. తెలుగు సంవత్సరాదిని కూడా ఇంగ్లీషులో చెప్పుకోవడంలోనే ఈ మార్పు మనకు కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. ఇంతకూ చైత్ర శుద్ధ పాడ్యమి నాడు ఉగాది చేసుకోవమే సంప్రదాయం గాని ఎవరైనా దాన్ని ఏప్రిల్ వ తేదీన అని మాత్రమే చెబుతారు. సెలవులు గట్రా ఆ విధంగానే తీసుకుంటారు. ఇవన్నీ విశ్వాసం వాస్తవాలతో సర్దుబాటు చేసుకొని మనుగడ సాగిస్తున్న తీరును చెబుతాయి. మరోవైపు నుంచి చూస్తే దేశీయ సంస్కృతులు వుండటంలో పెద్ద దోషం లేదు గాని వలస వాదం వాటన్నిటిని నిర్మూమథామం చేసి ఏకరూప సంస్కృతిని రుద్దింది. రవి అస్తమించదని చెప్పుకున్న బ్రిటిష్ సామ్రాజ్యాధిపత్యం ప్రతిచోటా తన క్యాలెండర్‌నే వాడుకలోకి తెచ్చింది. చంద్రమాన సంవత్సరాలలో నెలకు నాలుగు వారాలు చొప్పునే లెక్కించి దాన్ని సరిచేయడానికి అధిక మాసం,శూన్యమాసం లెక్కిస్తుంటారు. ఇందుకు భిన్నంగా ఇంగ్లీషు క్యాలెండర్‌లో నెలను బట్టి 30,31 రోజులు ఖాయంచేసి ఫిబ్రవరిలో మాత్రం 27,లీపు సంవత్సరంలో మాత్రం 28 రోజులు చూపిస్తుంటారు. చాంద్రమానం ఆధారంగా కాలాన్ని గణించిన భారతీయ సంప్రదాయానికి సౌరమానంపై ఆధారపడిన పాశ్చాత్య గణనకు మూలంలోనే తేడా వుంది.అయినా రెంటినీ కలగాపులగం చేసిన మిశ్రమ జాతకాలు ఇప్పుడు నడుస్తున్నాయంటే అంతకంటే గత్యంతరం లేదు గనకే. బిడ్డ ఖచ్చితంగా ఏ క్షణంలో పుట్టిందనేది ఎవరూ లెక్కించలేరు గనక అసలు సిజేరియన్ ద్వారా ఆ క్షణంలోనే బయిటకు వచ్చేట్టు చేస్తున్నారంటే అది విజ్ఞానానికి విశ్వాసానికి వివాహం చేయడం కాక మరేమిటి?ఇదిగో ఇలాటి తతంగాలన్నిటికీ నాందీ వాచకం ఉగాది. అందుకే ఆ రోజున పర్వదిన లాంఛనాలతో పాటు కానుకలివ్వడం, దస్త్రం మార్చడం వంటి పనులు చేస్తారు.

ఏది ఏమైతేనేం, తెలుగు వారి సంవత్సరాదిగా చెప్పుకునే ఉగాదిని ఇంగ్లీషు కాలంలో తెలుగు ఏడాదిగానూ, సంప్రదాయ సంవత్సరంగానూ పరిగణించడం వాస్తవానికి దగ్గరగా వుంటుంది. తరాలు మారే కొద్దీ చైత్ర వైశాఖాలను లెక్కించగల వారు కూడా కనుమరుగు కావచ్చునేమో. ఇంగ్లీషు కాలం ఇలాగే కొనసాగుతుందో లేక భారతీయ కాలం వచ్చేస్తుందో చెప్పాల్సింది కూడా కాలమే! ★

అదృష్టం లెక్కలకై ఆరాటం

ఉగాది పండుగ నాడు వీలైనంత వరకూ సంప్రదాయ వస్త్రాల్లోనే జనం కనిపిస్తారు. ఇటీవలి కాలంలో భక్తి విశ్వాసాలను కూడా కార్పొరేట్ పద్ధతుల్లో పెంచుతున్నారు గనక మామూలుగా మాడ్రన్ దుస్తులు ధరించే వారు కూడా ఆ రోజున మాత్రం పరికిణీ ఓణీ, పట్టుచీరలలో దర్శనమిస్తారు. అబ్బాయిలైతే జీన్సుకు బదులు సల్వార్ కమీజ్‌లు వేసుకుని ఉత్తరీయాలు కప్పుకుని అగుపిస్తారు. పిజ్జాలు బర్గర్లు ఆరగించేవారు అనివార్యంగా ఉగాది పచ్చడి తిన్నామనిపిస్తారు. అభద్రత తాండవిస్తున్న నేటి కాలంలో అదృష్టం పరీక్షించుకోవడం కోసం పంచాంగాన్ని ఆశ్రయిస్తారు. వచ్చే ఏడాది మాకు ఏమవుతుందని వీరంతా అడుగుతుంటే పంచాంగమే పెద్ద వినియోగదారీ దర్శనమై పోతుంది. లోగడ కన్నా ఎక్కువగా ఇప్పుడు యువతీ యువకులు తమ రాశిని చెప్పి ఎలా వుంటుందని అడగడం తాజా ఫ్యాషన్‌గా మారింది. దాన్ని బట్టి ఆశలూ ఆందోళనలూ పెంచుకోవడం కూడా కనిపిస్తుంది. పాశ్చాత్య దేశాల రాశులకూ మన దేశంలో పంచాంగ ఫలితాలకు తేడా వున్నా రెంటినీ మేళవించి చూసుకుంటూ వీలైనంత వరకూ విజయం కలుగుతుందన్న భరోసా పొందడానికి వీరు యత్నిస్తుంటారు. పంచాంగ శ్రవణ ప్రత్యక్ష ప్రసారాలు, ప్రశ్నలకు జవాబులు, రాజకీయ నేతల ప్రచార ప్రహసనాలు సినీ తారల ఆశా తోరణాలు ఇవన్నీ కలసి ఉగాది పంచాంగాల డిమాండును బాగా పెంచుతున్నాయి. కృషితో నాస్తి దుర్భిక్షం అన్న చోటనే అదృష్టం కోసం ఇంతగా ఆరాటపడటం నిజంగా విచిత్రమనిపించదూ?

కథ

రైతువాణి

- చందు శ్రీనివాసరావు



ఆరోజు డ్యూటీ ముగించుకుని ఇంటికి చేరేసరికి రాత్రి 10 గంటలు దాటింది. కాళ్లు కడుక్కుని పడక్కుర్చీలో కూలబడ్డా. పక్కనున్న రిమోట్ అందుకుని టీవీ పెట్టా. ఏ ఛానల్ చూసినా 'ఈ సంవత్సరం తుఫాన్‌కి నిండా మునిగిన రైతన్న , వర్షం తీరు - రైతు బేజారు, అంచనాలకు అందని నష్టం, 200 చేరిన రైతుల ఆత్మహత్యలు' అంటూ ఒకటే ఊదరగొడుతున్నాయి. వాటిని చూస్తుంటే బాధనిపించింది. అయ్యో అసలే అనేక సమస్యలతో సతమతమౌతున్న రైతన్నకి ఎంత కష్టకాలమొచ్చింది. 'మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు' అనిపించింది.

ఇంతలో నా భార్య సత్యవతి మంచినీళ్లు ఇస్తూ 'ఏంటండీ ఈ రోజు ఆలస్యం అయింది' అంది. కాస్త వర్క్ ఎక్కువగా ఉండి ఆలస్యం అయిందిలే. పిల్లలు ఎక్కడ?

'చిన్నోడు రంగు పెన్సిళ్లు, పెద్దోడు క్యాలిక్యులేటర్ కావాలంటున్నారు. ఈ రోజు రైతుల ధర్నా అంట. వాళ్లకి స్కూల్ లేదు. ఉదయం నుండి ఒకటే ఆటలు. ఆడీ ఆడీ అలసిపోయి త్వరగా తిని పడుకున్నారు. వేన్నీళ్లు పెట్టాను. స్నానం చేయండి' అంటూ లోపలికి నడిచింది.

స్నానం చేసి, భోజనం ముగించి పక్కమీదికి చేరేసరికి పదకొండు గంటలయింది. నిద్రపోయేముందు కాసేపు ఆరోజు ఊళ్లో విషయాలు చెబితే గానీ మా ఆవిడకు నిద్ర పట్టదు.

"ఏవండీ! మీకు ఈ విషయం తెలుసా? ఈ రోజు సాయంత్రం మీ ప్రాణ స్నేహితుడు రంగయ్య ఇంటికి అప్పుల వాళ్లు వచ్చి నానా రభస చేశారు. చాలా పెద్ద మొత్తంలో బాకీ ఉన్నారట. వడ్డీ కలుపుకుని లక్షల్లో ఉందట. రంగయ్య కాళ్లా వేళ్లా పడితే ఓ వారం రోజులు గడువు ఇచ్చారు. ఈ లోగా అణా పైసలతో సహా అప్పు తీర్చకపోతే ఇల్లూ, వాకిలీ జప్తు చేయించి బజారుకీడుస్తామంటూ వార్నింగ్ ఇచ్చి వెళ్లారు. పాపం పార్వతమ్మ, పిల్లలు కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్నారు. రంగయ్య నిలువు గుండె పడిపోయి నోట మాట లేకుండా కూలబడ్డాడు. వాళ్లను చూస్తే చాలా బాధనిపిస్తుంది. భోజనం తీసుకెళ్లి తినమని ఎంత బతిమాలినా ఒక్కరూ తినలేదు. చుట్టుపక్కల వాళ్లు ఎంత సముదాయించినా వాళ్ల కన్నీటికి అంతం లేదు'

'ఈ సంవత్సరం కురిసిన వర్షాలకి రైతులు నిలువెల్లా మునిగిపోయారు. ఎటు చూసినా అప్పుల బాధలు, రైతు ఆత్మహత్యలు. ఏం చేస్తాం. సరే ఉదయాన్నే రంగయ్యను పలకరించి ధైర్యం చెప్పి పరిష్కారం గురించి ఆలోచిస్తాలే పడుకో' అన్నాను.

నాకు మాత్రం నిద్ర పట్టడం లేదు. పాత జ్ఞాపకాలన్నీ ఒక్కొక్కటిగా కళ్లముందు కదులుతున్నాయి. రంగయ్య, నేను ఎస్.ఎస్.సి వరకు కలిసి చదువుకున్నాం. ఇరుగు పొరుగు ఇళ్లు కావడంతో ఎవరికి ఏ సమస్య వచ్చినా ఒకరికి ఒకరు సహాయపడే అలవాటు మా తాతముత్తాతల కాలం నుండి వస్తోంది.

పది తర్వాత వాడు వ్యవసాయాన్ని నమ్ముకున్నాడు. నేను డిగ్రీ చేసి, ఆపై చదివే స్థోమత లేక, సరైన ఉద్యోగం రాక వ్యవసాయంలో దిగాను. వాళ్లకి, మాకు చెరో ఐదెకరాల పొలం ఉంది. ఇద్దరికీ పెళ్లిళ్లయి, ఇద్దరేసి పిల్లలు ఉన్నారు.

ఈ వ్యవసాయం చేయడంలో ఉండే కష్టం తెలియడానికి నాకు ఎక్కువ సమయం పట్టలేదు. నేను వ్యవసాయానికి వచ్చేనాటికి పీకల్లోతు అప్పుల్లో ఉన్నారు నాన్న. పొలాన్ని, అప్పుల్ని నా చేతిలో పెట్టి కాలం చేశారు. జీవితంలో వ్యవసాయమే జీవనోపాధిగా ఉండకూడదని ఓ గట్టి నిర్ణయానికి వచ్చా. నిర్ణయం అయితే తీసుకున్నాను గానీ, ఏం చెయ్యాలో, ఎలా ఈ అప్పుల్ని తీర్చి నా కుటుంబాన్ని పోషించుకోవాలో తెలియలేదు. మదిలో అంతర్మథనం. అలా ఆలోచిస్తూ ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపా. చివరికి ఓ మంచి ఆలోచన తట్టింది. నా భార్యతో చర్చించి అమల్లో పెట్టా. అదేంటంటే... నాలుగు ఎకరాలు కౌలుకి ఇచ్చి, మిగిలిన ఎకరం పొలంలో పండ్ల చెట్లు, అంతర పంటగా వరి వేసి, కూరగాయ మొక్కలు పెట్టా. నీటి ఎద్దడి తట్టుకోడానికి ఈశాన్యం మూల వర్షాధార బావి తవ్వుకున్నా. వేన్నీళ్లకి చన్నీళ్లలా నా ప్రతి కష్టంలో సత్యవతి పాలు పంచుకునేది. తనూ ఓ పాడిగేదెను మేపుతూ, ఆ ఎకరంలో పని పాటలు చక్కబెట్టేది. ఓ ఎరువుల కంపెనీలో మార్కెటింగ్ చేసే పని చూసుకున్నా. సెలవు రోజుల్లో పొలం పని చూసుకునేవాణ్ణి. అలా పూర్తిగా వ్యవసాయం మీదనే ఆధారపడకుండా కుటుంబ అవసరాలకు సరిపోయే విధంగా పొలం పని చేసుకుంటున్నా. మా అవసరాలకు సరిపోను మిగిలిన పండ్లు, కూరగాయలు ఇంటి దగ్గర అమ్మేవాళ్ళం. ఇలా... చిన్న చిన్న అప్పులు తీర్చి పిల్లల్ని చదివించుకుంటున్నా. పది సంవత్సరాల్లో మరో రెండెకరాల పొలం కూడా కొన్నాను.

నేను ఇలా వుంటే రంగయ్య మాత్రం పూర్తిగా వ్యవసాయం పైనే ఆధారపడి తాతలనాటి అప్పుల్ని తవ్వుతూ, పూడుస్తూ బతుకు బండిని ఈడ్చుకొస్తున్నాడు. ఈ సంవత్సరం కురిసిన వర్షాలకి, వరదలకి పంట మొత్తం నీళ్ల పాలయింది. ఊహించని ఎదురు దెబ్బకి రంగయ్య పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. ఇన్నాళ్లు ఎలాగో గుండెనిబ్బరంతో నెట్టుకు వస్తున్న వాడికి ఎంత కష్టం వచ్చింది. ముందు చూస్తే నుయ్యి, వెనుక చూస్తే గొయ్యిలా వుంది వాడి పరిస్థితి. ఈ పరిస్థితి నుండి ఎలా బయటపడగలడు? నేను ఎలా ఏమైనా సాయం చేయగలనా? అని ఆలోచిస్తున్నాను. ఈలోపు ఏ అఘాయిత్యం చేసుకోడు కదా! అని నా మనసు పరిపరివిధాలుగా పోతోంది.

ఇంతలో రంగయ్య ఇంట్లో నుండి వాడి భార్యా పిల్లల ఏడుపు వినిపించింది. ఆ ఏడుపులకి ఉలిక్కి పడ్డాను. నేను, సత్యవతి ఒక్క ఉదుటున వాళ్లింట్లో ఉన్నాం. ఆ అరుసపులు విన్న చుట్టు పక్కల వాళ్లు గుంపులు గుంపులుగా వస్తున్నారు. నేను ఊహించిందే జరిగింది. నురగలు కక్కుతూ, వాంతులు చేసుకుంటూ ఎగిరెగిరి పడుతున్న రంగయ్య, పక్కనే సగం ఖాళీ చేసిన పురుగు మందు డబ్బా, గుండెలవిసేలా ఏడుస్తున్న అతని భార్యా పిల్లలు... ఆ దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరికి హృదయం చలించిపోయింది. తేరుకుని 108కి ఫోన్‌చేశా. ఈలోగా మాకు తోచిన ప్రథమ చికిత్సలు చేసి కొంత మందు కక్కించాం. 15 నిమిషాల్లో 108 వ్యాన్ వచ్చింది. ఏ మాత్రం ఆలస్యం చెయ్యకుండా రంగయ్యని వ్యాన్‌లో ఎక్కించాం. ఈలోగా సత్యవతి మాఇంట్లోకెళ్లి యాభైవేల రూపాయల డబ్బులు తెచ్చిచ్చింది. నాతోపాటు రంగయ్య భార్య, మరో నలుగురు బండిలోకి ఎక్కేశారు. అరగంటలో గుంటూరులో మందు కేసులకి బాగా పేరున్న డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లాం. బల్లపై కోరినంత పెడితే కానీ పేషెంట్ ఒంటిపై చెయ్యి వెయ్యనని ఆ డాక్టర్ భీష్మించుకు కూర్చున్నాడు. మారు మాట్లాడకుండా నా దగ్గరున్న మొత్తాన్ని ఆయన చేతిలో పోశా. అన్ని ఫార్మాలిటీస్ పూర్తయ్యాక చికిత్స మొదలెట్టారు. రంగయ్య భార్యను సముదాయించడం ఎవరికీ సాధ్యం కావట్లేదు. ఓ గంట గడిచాక డాక్టర్ బయటికి వచ్చి "భయపడవలసిందేమీ లేదు. చాలా వరకు మందుని ఇంటిదగ్గరే కక్కించడం వల్ల, సరైన

సమయంలో ఆసుపత్రికి తీసుకురావడం వల్ల గండం గడిచింది. అయినా విషం కాబట్టి ఓ వారం రోజులు అబ్జర్వేషన్‌లో ఉంచాలి. అన్నట్లు భాస్కర్ అంటే ఎవరు మీలో?" అన్నారు.

"నేనే" అంటూ ముందుకెళ్లా. "ఇదిగో ఈ సూసైడ్ నోట్ పేషెంట్ జేబులో దొరికింది" అంటూ నా చేతికిచ్చారు. డాక్టర్ మాటలు విన్నాక మేమంతా గుండెల నిండా ఊపిరి పీల్చుకున్నాం.

'ఇక కంగారు పడవలసిందేమీ లేదు. మీరంతా కాస్త రెస్ట్ తీసుకోండి. ఏమైనా అవసరమైతే చూసుకోడానికి నేను మేలుకుని ఉంటా" అని మిగతా వాళ్లకి చెప్పాం. ఇంటికి ఫోన్ చేసి అపాయం తప్పిందని, పిల్లల్ని ధైర్యంగా ఉండమని చెప్పాను. సత్యవతితో వాళ్లకి తోడుగా వుండమని చెప్పా. రంగయ్య భార్యతో సహా తలో మూల సర్దుకుని నడుం వాల్చారు. నాకు కూడా నిద్ర ముంచుకు వస్తోంది. కళ్లు మూతలు పడుతున్నాయి. ఎప్పుడు ఏ అవసరం వస్తుందోనని నిద్రను కనుగుడ్లలోనే దాచేసి అంతక్రితం డాక్టర్ ఇచ్చిన సూసైడ్ నోట్ బయటికి తీశా.

ప్రియమైన భాస్కర్‌కి,

నేను జీవించడానికి ఉన్న అన్ని దారులూ మూసుకుపోయాయి. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆత్మహత్య చేసుకుంటున్నా. నాభార్య పిల్లలూ జాగ్రత్త. ఈ ప్రపంచంలో నువ్వు తప్ప నాకెవరున్నారు?

రైతులందరికీ నేనిచ్చే సలహా ఒక్కటే. మన దేశంలో డెబ్భై శాతం మంది ప్రజలు వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవిస్తున్నారు. అదే అవకాశంగా భావించి వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న అనేక కంపెనీలు, వ్యాపారులు, దళారులు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ రైతులను దోచుకు తింటున్నారు. రైతు పని కొనబోతే కొరివి, అమ్మబోతే అడవిలా తయారైంది.

నకిలీ విత్తనాలు, కల్తీ మందులు, ఎరువుల కొరత, ఎరువుల బ్లాక్ మార్కెట్, కూలీల కొరత, అంతులేని చీడపీడలు, ఇవన్నీ చాలవన్నట్లు వర్షాభావం, వరదలు, తుఫానుల వంటి ప్రకృతి వైపరీత్యాలు అన్నీ కలిసి రైతన్న గొంతు నులిమి చంపుతున్నాయి. అటు చూస్తే ప్రభుత్వం ఇచ్చే గిట్టుబాటు ధర కూడా అంతంత మాత్రంగానే ఉంది.

మనకన్నా అడుక్కుతినే వాడే నయం. రెండు పూటలా ఏ బాధ లేకుండా కడుపు నింపుకుంటున్నాడనిపిస్తుంది. గత 15 సంవత్సరాల నుండి నేను వ్యవసాయాన్నే నమ్ముకున్నా. ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా మిగిల్చింది లేదు. ఇంట్లో ఉన్న చిన్నా పెద్దా అందరూ రెక్కలు ముక్కలు చేసుకుంటే మిగలక పోగా అప్పుల తిప్పలు తప్పడంలేదు. ఆరుగాలం పండించి కనీసం గిట్టుబాటు ధర నిర్ణయించుకోలేని అశక్తుడయ్యాడు రైతు. అదే కూరగాయల మార్కెట్లో ఓ చిన్న

వ్యాపారిని కదిలించు 'నేను ఈ రేటుకే అమ్ముతాను. ఇష్టమైతే కొను, లేకపోతే లేదు' అంటాడు. అతనికి తన సరుకు మీద ఉన్న వ్యాపార దక్షత మనకేది. ఒంటికి సుఖంలేదు. కాయకష్టం చేసినా అప్పు చేయకుండా పిల్లలకి మంచి చదువు చెప్పించలేము. సమాజంలో గౌరవం లేదు. మంచి బట్ట కట్టే అవకాశమూ లేదు. రాత్రనకా పగలనకా, ఎండనకా వాననకా కష్టపడుతూ సర్వస్వమూ దీనిలో పెడితే చివరికి ఏం మిగిలింది? అందుకే ఈ వ్యవసాయాన్ని వదిలేసి, ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలి.

నేనూ అందరిలాగే జీవితం గురించి ఎన్నో కలలు కన్నా. గొప్పవాణ్ణి కావాలని, భార్యాపిల్లలకు ఏ లోటూ లేకుండా చూడాలని, పిల్లలకి మంచి చదువులు చెప్పించాలని అనుకున్నా. ఈ వ్యవసాయంలో ఎవరికీ సరైన న్యాయం చేయలేకపోయా. నాతోపాటు చదువుకుని వేరే రంగాల్లో స్థిరపడిన వాళ్లు అభివృద్ధి చెందితే నేను మాత్రం నానాటికీ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా. అందుకే

పూర్తిగా వ్యవసాయాన్నే నమ్ముకోకండి. తోడు ఆదాయ మార్గాలు వెతుక్కోండి. మీ జీవితాలు కాపాడుకోండి!

ఇట్లు

రంగయ్య.

ఇన్నాళ్లు వాడి మనసులో దాచుకున్న ఆవేదనను తలచుకుంటే దుఃఖం ఆగట్లేదు. ఐసియు నుండి నర్స్ బయటికి వచ్చి మందుల చీటీ చేతికిస్తూ "మందులు తీసుకురండి" అంది. చూస్తే తెల్లగా తెల్లారిపోయింది.

"మా వాడికి ఎలా ఉందమ్మా" అడిగాను.

"పర్వాలేదండి. ప్రస్తుతం హాయిగా నిద్రపోతున్నారు. కాసేపు ఆగి టిఫిన్ పెడతారు. తర్వాత జనరల్ వార్డుకి మార్చుతాం" అని లోపలికెళ్లింది.

నర్స్ మాటలకి అందరూ లేచారు. "ముఖాలు కడుక్కోండి. నేను వెళ్లి టిఫిన్ తీసుకొస్తా" అని బయటికెళ్లాను. మందులు, టిఫిన్ తీసుకొచ్చా. అందరం టిఫిన్ చేశాం. రంగయ్యను జనరల్ వార్డుకి మార్చారు. రంగయ్య భార్యను అక్కడే ఉంచి మేమంతా ఇంటికి వెళ్లి ఆ వారం రోజులూ రంగయ్య పొలం పని చక్కబెట్టాం. ఊళ్లో ఉన్న అందరూ తలొక పని చేసి రంగయ్యకు తమ సంఘీభావాన్ని తెలుపుతున్నారు. వారం తర్వాత బిల్లు కట్టి రంగయ్యను ఇంటికి తీసుకొచ్చాం. రంగయ్య ఇంటికి వచ్చిన విషయం తెలిసి ఊళ్లో వాళ్లంతా చూడ్డానికి వచ్చారు. రంగయ్యా అతని భార్యా అందరికీ పేరుపేరునా దణ్ణాలు పెట్టి కృతజ్ఞతలు చెప్పారు. "నేను మళ్లీ బతికిబట్ట కడతానని అనుకోలేదు. మీరు చూపిన ప్రేమాభిమానాలే నన్ను బతికించాయి" కళ్లనిండా నీళ్లతో రంగయ్య అన్నాడు.

"ఇలాంటి సమయంలో కాకపోతే ఎప్పుడయ్యా మనిషి మానవత్వం చాటుకునేది?" అన్నారు కొందరు. అప్పిచ్చినవాళ్లు వచ్చి "మమ్మల్ని క్షమించు రంగయ్యా. మేము తొందరపడ్డాం. మా బాకీ తర్వాత తీరుద్దువుగానిలే. నీ ఆరోగ్యం జాగ్రత్త. త్వరగా కోలుకో" అని చెప్పి వెళ్లి పోయారు. వాళ్లని చూస్తే మనిషిలో ఇంకా మంచితనం ఉందనిపించింది.

"ఒరేయ్ భాస్కర్! నువ్వే లేకుంటే ఈ రోజు రంగయ్య లేడురా" అని వాటేసుకుని బావురుమన్నాడు. "నీ రుణం ఎలా తీర్చుకోను?" అంటూ వెక్కి వెక్కి ఏడ్చాడు.

"ఛా! ఊర్కో వెధవ. ఆ పదలో ఉన్న వాణ్ణి ఆదుకోవడం మనిషిగా నా బాధ్యత. అందునా నువ్వు నా స్నేహితుడివి. కాబట్టి ఆ బాధ్యత మరింత పెరిగింది.

"అది సరే! ఇక ముందు ఏం చేద్దామనుకుంటున్నావురా?" అన్నాను.

"నువ్వే ఏదైనా చెప్పరాదు?"

"అయితే విను రేపు నీతో పాటు మనూళ్లో ఉన్న రైతులందరినీ సమావేశపరిచి ఒక ఆదర్శవంతమైన మార్గాన్ని ఎన్నుకుందాం. దాని ద్వారా రైతువాణిని ఈ లోకానికి చాటుదాం. మొట్ట మొదటి రైతు చైతన్యవాణి మన ఊరినుండే వినిపించాలి" అన్నాను.

నా మాటలకి రంగయ్యతో పాటు అక్కడున్నవాళ్లందరూ సరేనన్నారు. తెల్లారి ఉదయాన్నే అందరినీ సమావేశపరిచి నా మనసులో ఉన్న విషయాన్ని చెప్పాను. అదేంటంటే ఊరిలో ఉన్న ప్రతి రైతూ (కౌలుతో సహా అందరూ) ఒక్కో ఎకరాన్ని తన కుటుంబ అవసరాలకు పండించుకుని మిగిలిన దానిలో అంతర పంటలు, పండ్ల తోటలు, టేకు మొక్కలు వేద్దాం. ఇదిగాక ఎవరికి చేతనైంది వారు అందరూ తమ స్థాయిని బట్టి చిన్న వ్యాపారమో, ఉద్యోగమో, చేతి వృత్తినో ఎన్నుకుంటే బాగుంటుందని అన్నాను. కూటికోసం కోటి విద్యలు అనే సామెత ఉండనే ఉంద కదా. ఈ పద్ధతిని అందరూ స్వాగతిస్తున్నట్లు హర్షధ్వానాలు చేశారు. అది చూసిన నాకు భవిష్యత్తులో రైతు ఆత్మహత్యలు లేని ఊరిని చూడగలమన్న ఆశ మిణుకు మిణుకుమంది. ★

విశ్లేషణ

మీరూ... మీ ఆవేశాలు..

మనం ఆరోగ్యంగా ఉండడం అంటే శరీరం మనసూ ఆరోగ్యంగా ఉండాలి. మనసు ఆరోగ్యంగా లేకపోతే శరీరపు అనారోగ్యాలు త్వరగా నయం కావు. అందుకే చాలామంది వైద్యులు రోగిని సమగ్రంగా పరిశీలించి వైద్యం చేస్తారు.

ఆవేశాల కారణంగా శరీరానికి అనారోగ్యం వస్తూ ఉంటుంది. వైద్యచికిత్సల కోసం వెళ్లే వారిలో దాదాపు మూడువంతుల మంది రోగులకు మానసిక ఉద్రేకాలు, ఆవేశాలు శారీరక అనారోగ్యాలకు కారణాలవుతున్నాయని పరిశోధకులు భావిస్తున్నారు.

ప్రతికూల భావావేశాలు, స్వయం నాశకాలుగా తయారయి మనిషిని రోగగ్రస్థుణ్ని చేస్తాయి. తమాషా ఏంటంటే అనుకూల భావావేశాలు ఆరోగ్యాన్ని తెచ్చిపెడతాయి. మనిషికి స్వస్థత చేకూరుస్తాయి.

- సి.వి. సర్వేశ్వరశర్మ

ఫోన్ నెం: 9866843982

sarma.chavali@gmail.com

ఆనందం, ఆశావాదం, ప్రేమ, వాత్సల్యం, విశ్వాసం వంటి భావావేశాలు మనిషిలో ఆరోగ్య వాతావరణాన్ని తెచ్చిపెడతాయి. కోపం, రోషం, అపరాధం, దుఃఖం, నిరాశ వంటివి అనేక శారీరక రుగ్మతలకు ప్రధాన కారణాలవుతాయి.

మనిషి ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడంలో మనసుకు మించింది మరొకటి ఉండదని పలువురి మానసిక శాస్త్రవేత్తల అభిప్రాయం.

మనసు - ఆరోగ్యం

ఒత్తిడి, ఆందోళన, భయం వంటి వాటికి మనిషి స్పందించే రీతిని బట్టి గుండె పనితీరు, రక్తప్రసరణ, శరీరంలోని ప్రతి కణమూ, అవయవాల పని తీరు ఆధారపడి ఉంటుంది. కడుపులోని జీర్ణక్రియ, శ్వాసక్రియా వ్యవస్థ కూడా ప్రభావితం అవుతాయి.

ఒక్క మాటలో చెప్పాలంటే మీ మానసిక స్థితి మీరు ఎటువంటి అనారోగ్యానికి గురవుతారో, ఎంతకాలం జీవిస్తారో నిర్ణయిస్తుంది. మగవారికన్నా ఆడవారు ఎక్కువ ఆవేశాలకు గురవుతుంటారు. కాబట్టి వారిలో నిస్పృహ అధికంగా ఉండడమే కాకుండా మానసిక స్థితి ఫలితంగా అనారోగ్యాలు సులువుగా వస్తుంటాయి.

మైగ్రెయిన్, చర్మంపై రాషెస్, ఆస్మా, నిస్సత్తువ వంటి అనేకానేక శారీరక అనారోగ్యాలు ఆడవారిని వేధిస్తూ ఉంటాయి.

జాగ్రత్తగా పరికించి చూస్తే ఆదరణ, కావలసిన వారి ప్రేమాభిమానాలు పొందే రోగులు త్వరత్వరగా కోలుకోవడం గమనిస్తాం. నిస్పృహ, ఎవరికీ అవసరంలేని, ఎవరి ఆదరణ లేని అనాథలు రోగం నుండి చాలా ఆలస్యంగా బయటపడడం జరుగుతుంటుంది. ఆశావాద ఆలోచనలు రోగికి టానిక్‌లా పనిచేసి వేగంగా ఆరోగ్యవంతుణ్ణి చేస్తాయి.

ఒక సంఘటన

హైదరాబాద్‌లో సీతారత్నం ఒంటరిగా ఉంటోంది. కొడుకు అమెరికాలో ఉంటున్నాడు. కొడుకు, కోడలు ఉద్యోగస్థులు. ఇద్దరు మనుమలూ చదువుతో బిజీ. అప్పుడప్పుడు సీతారత్నంతో ఫోన్లో మాట్లాడేవారు. ఆమెను ఒంటరితనం బాగా వేధించేది.

ఒక రోజున ఆమెకు గుండెపోటు రావడంతో చుట్టుపక్కల స్నేహితులు ఆమెను ఒక నర్సింగ్‌హోంలో చేర్పించారు. డాక్టర్లు ఆమెకు నాణ్యమైన చికిత్సలు అందిస్తున్నారు. ఆమెను చూడడానికి చుట్టుపక్కల గల స్నేహితులు వస్తున్నారు, వెళ్తున్నారు. తనకెవరూ లేరనే దిగులు ఆమెలో ఉంది.

నర్సింగ్‌హోంలో చేరి పదిహేనురోజులయినా ఆమె కోలుకోలేదు. ఒక సాయంత్రం ఆమెకు అమెరికానుండి కొడుకు ఫోన్‌చేసి "నేను, నీ కోడలు నిన్ను మా దగ్గరకు తీసుకురావాలనుకుంటున్నాం. నీ మనుమలు ఇద్దరూ నిన్ను చూడాలని, నీతో గడపాలని ఎదురుచూస్తున్నారు. నువ్వు మాతో ఉంటే మాకూ ఎంతో సంతోషంగా ఉంటుంది. నీ స్వేచ్ఛకు ఎటువంటి ఇబ్బందీ ఉండదు. నువ్వు తయారుగా ఉంటే నేను హైదరాబాదు వచ్చి నిన్ను తీసుకెళతాను" అన్నాడు.

పదిహేను రోజులుగా స్వస్థతకు రాని సీతారత్నం కేవలం మూడు రోజుల్లో కోలుకుని నర్సింగ్‌హోం నుండి డిశ్చార్జి అయింది. తన కోసం తపించేవాళ్లున్నారనే భావం మనిషికి ఎంతో బలాన్ని ఇస్తుంది. భవిష్యత్తుపై ఎన్నో ఆశలు, ప్రణాళికలు ఆమెలో కొత్త బలం తెచ్చి పెట్టాయి.

వ్యక్తిత్వాన్ని బట్టి ప్రతిస్పందన

ఒకే సంఘటనకు వారి వారి వ్యక్తిత్వాలు, ధోరణులను బట్టి భిన్నంగా స్పందిస్తుంటారు. కుదిరిన పెళ్లి అకస్మాత్తుగా ఆగిపోయింది. దీనికి సరళ నిస్పృహకు లోనయి తిండి తినడం మానేసింది. సుజాతకు ఇలా జరగడం వల్ల ఆమెకు పిచ్చికోపం వచ్చింది. పద్మినికి పెళ్లి ఆగిపోవడం ఎంతో అవమానం అన్పించింది. సురేఖ తనకు పెళ్లి ఆగిపోయిందని తెలియడంతో బాగా నిర్లక్ష్యంగా తయారయింది. వనజ తనకు పెళ్లి చెడిపోయిందని తెలిసి ఎంతో హాయిగా భావించింది.

అంటే ఒకే సంఘటన పట్ల భిన్న వ్యక్తుల స్పందన వేరువేరుగా ఉంటుంది. మానసిక స్థితిని బట్టి రోగాలు రావడాన్ని సైకోసోమాటిక్ అనారోగ్యాలు అంటారు. సైకీ అంటే మనసు, సోమా అంటే శరీరం.

మహిళల విషయంలో

మహిళల్లో ఈ సైకోసోమాటిక్ అనారోగ్యాలు, వారి బహిస్టులు, గర్భం ధరించడం, మెనోపాజ్‌లపై ప్రభావం చూపుతున్నాయి. యువతుల్లో ఈ భావావేశాల ప్రభావం ఎక్కువగా వారి ఆరోగ్యాలపై ఉండక పోవడం విశేషం. యువతులు వారి చదువులు, ఉద్యోగాల్లో చాలా బిజీగా ఉండడం వల్ల ఆవేశాలకు లోనయ్యే అవకాశం తక్కువగా ఉండడం ఒక కారణం కావచ్చు.

కుటుంబపరంగా ఉండే ఆవేశాలు తీవ్రంగా ఉంటాయి. వృత్తిపరంగా ఉండేవి చాలా తాత్కాలికంగా ఉంటాయని దీనికొక వివరణ ఇస్తున్నారు నిపుణులు. అయితే బాగా కన్పించాలనే తపనతో యువకుల్లోనూ, యువతుల్లోనూ డైటింగ్ కారణంగా ఆనోరెక్సియా నెర్వోసా వస్తోంది. బరువు తగ్గాలని, సన్నగా ఉండాలనే ఆత్రుతతో చేసే డైటింగ్ ఫలితం ఇది. వీరిలో నిస్పృహ, నిరాశ వీరి అనారోగ్యాన్ని మరింత ఉధృతం చేస్తున్నాయి.

ప్రతికూల ఆవేశాల వల్ల ఎన్నెన్నో అనారోగ్యాలు వస్తాయి. ఈ ఆవేశాలు మెదడు వద్ద ఉండే హైపోథాలమస్‌పై తమ ప్రతాపం చూపుతాయి. ఈ హైపోథాలమస్ మనిషి పిట్యూటరీ గ్రంథిపై అజమాయిషీ చేస్తూ ఉంటుంది. ఇదే శరీరంలో విడుదలయ్యే హార్మోన్లను ప్రభావితం చేస్తుంది. హార్మోన్ల ఉత్పత్తిలో మార్పులు రావడం వల్ల అనారోగ్యం వస్తుంది.

ఆడపిల్లల విషయంలో

పరీక్షల ముందు ఆడపిల్లలు విపరీతమైన ఒత్తిడికి గురికావడం వల్ల, కొత్తగా పెళ్లయిన అమ్మాయిలు అత్తవారింట విపరీతమైన ఆందోళనకు గురికావడం వల్ల సాధారణంగా ఉండే వారి రుతుక్రమం ఆగిపోతుంది. ఈ ఇబ్బంది చాలామంది ఆడపిల్లల్లో కన్పిస్తుంది. తీవ్రమైన ఒత్తిడి, నిరాశ, మానసిక ఆందోళన, విచారం ఇవన్నీ ఈ స్థితికి కారణాలవుతాయి.

ఈ ఒత్తిడుల నుండి బయటపడితే ఈ సమస్యలు పరిష్కారమౌతాయి. పరీక్షలు అయిపోతే వారు సాధారణస్థితికి వస్తారు. తల్లిదండ్రులతో అమ్మాయి నివసిస్తే ఆమె ఆరోగ్యం మామూలుగా ఉంటుంది. అత్తవారింటికి వెళితే మళ్లీ మొదలవుతుంది. ★



ఉగాది పచ్చడి

కావలసిన పదార్థాలు

మామిడికాయ ముక్కలు - 1 కప్పు, చింతపండు - నిమ్మకాయంత , బెల్లం - అరకప్పు, అరటిపళ్లు - 2 వేపపూవు - 4,5 రెమ్మలు, కారం/మిరియాలపొడి/పచ్చి మిర్చి - కొద్దిగా, ఉప్పు - చిటికెడు

తయారు చేసే విధానం

చింతపండు ఒక గ్లాసు నీళ్లలో నానబెట్టి రసం తియ్యాలి. మామిడికాయ, అరటిపండ్లు చిన్నచిన్న ముక్కలు చెయ్యాలి. బెల్లం, సన్నగా తరగాలి. చింతపండు రసంలో తరిగిన బెల్లం, అరటికాయ ముక్కలు వెయ్యాలి. సన్నగా కోసిన మామిడికాయ, అరటిపండు ముక్కలు, వేపపువ్వు, కారం/మిరియాల పొడి/పచ్చిమిర్చి ముక్కలు, ఉప్పు వేసి కలిపితే ఉగాది పచ్చడి రెడీ. ఓ ఐదు నిమిషాల తర్వాత తినేయొచ్చు. పుల్లపుల్లగా, తియ్యగా, కారంగా, ఉప్పగా చాలా బావుంటుంది. కొంచెం చేదు కూడా వుంటుందనుకోండి. ఐనా బావుంటుంది. ఇష్టాన్ని బట్టి చెరుకు, కొబ్బరిముక్కలు, ద్రాక్షపళ్ల కూడా వేసుకోవచ్చు.

పొంగలి

(2 నిమిషాల్లో)

కావలసిన పదార్థాలు

బియ్యం - ఒకకప్పు, నెయ్యి - అరకప్పు
పంచదార - అరకప్పు
యాలకుల పొడి - పావు టీ స్పూన్
జీడిపప్పు - పది, కిస్‌మిస్‌లు - పది

తయారు చేసే విధానం

అన్నం ఉడికాక అందులో పంచదార వేసి మరికొంత సేపు ఉడకనివ్వాలి. అన్నం బాగా మెత్తగా ఉడికాక అందులో నెయ్యి, వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్, యాలకులపొడి వేసి కలపాలి.



రవ్వ బొబ్బట్లు

కావలసిన పదార్థాలు

బొంబాయి రవ్వ - పావు కిలో
పంచదార - పావుకిలో
యాలకుల పొడి - 1 చెంచా
నీళ్లు - 2 గ్లాసులు
మైదా - పావు కిలో, నెయ్యి - తగినంత

తయారు చేసే విధానం

మైదా పిండిలో నీళ్లు, ఉప్పు వేసి పూరీపిండిలా కలుపుకుని పక్కన పెట్టుకోవాలి. బొంబాయి రవ్వ, నీళ్లు, పంచదార కలిపి స్టవ్ మీద పెట్టి ఉండకట్టకుండా కలుపుతూ ఉండాలి. బాగా ఉడికిన తరువాత దించి, చల్లారాక ఉండలు చేసుకోవాలి. ముందుగా కలిపి పెట్టుకున్న మైదాతో అరచేయంత పూరీలు చేసుకోవాలి. రవ్వ ముద్దను అందులో పెట్టి చుట్టూ పిండితో కవర్ చెయ్యాలి. ప్లాస్టిక్ కవర్ పై నూనె రాసి ఆ ముద్దను చపాతీలా ఒత్తుకోవాలి. వీటిని నెయ్యి వేసి పెనం మీద కాల్చుకోవాలి.

కొబ్బరి బొబ్బట్లు

కావలసిన పదార్థాలు

కొబ్బరి చిప్పలు - రెండు
మైదా - పావుకిలో
చక్కెర లేదా బెల్లం - 1 కప్పు
నూనె - తగినంత
యాలకులు - ఆరు

తయారు చేసే విధానం

కొబ్బరి చిప్పలు తురుముకోవాలి. చక్కెర లేదా బెల్లంలో కొద్దిగా నీళ్లు పోసి స్టౌమీద పెట్టాలి. కొద్దిగా కరిగిన తర్వాత కొబ్బరి తురుము అందులో కలపాలి. తీగ పాకం వచ్చేవరకు అంటే మొత్తం దగ్గరకు వచ్చేవరకు కలియదిప్పాలి. చివరిలో యాలకుల పొడి వేసి కలిపి స్టౌమీద నుండి దింపెయ్యాలి. ఇది చల్లారిన తర్వాత చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. మైదాను పూరీ పిండిలా కలిపి రెండు గంటలు నానబెట్టాలి. ఈ పిండిని కొద్ది కొద్దిగా తీసుకొని చిన్న పూరీల్లా వత్తుకోవాలి. అందులో తయారు చేసుకున్న ఉండను పెట్టి పూరీల్లా వత్తాలి. పెనం మీద బొబ్బట్లలాగా కాల్చాలి. ఇవి రుచిగా వుండడమే కాదు రెండు, మూడు రోజులు నిల్వ కూడా వుంటాయి.

వెజిటబుల్ పులిహోర

కావలసిన పదార్థాలు

బియ్యం - అరకిలో
క్యారెట్ ముక్కలు - 1 కప్పు
బంగాళదుంప ముక్కలు - 1 కప్పు
క్యాప్సికమ్ ముక్కలు - అరకప్పు
దొండకాయలు - 3
బీట్‌రూట్, క్యాబేజీ, పచ్చిబఠాణీ, బీన్స్ ముక్కలు - 3 కప్పులు
పచ్చిమిర్చి - 4
ఎండు మిర్చి - 4
నిమ్మకాయ రసం - పులుపు సరిపడా
ఇంగువ - చిటికెడు
పోపు సామాను - 3 స్పూన్లు
పల్లీలు - 2 స్పూన్లు
పసుపు - కొద్దిగా
ఉప్పు - తగినంత

తయారు చేసే విధానం

అన్నం ఒక పొంగు వచ్చాక తరిగిపెట్టుకున్న కూరగాయ ముక్కలన్నీ కలిపి ఉడకనివ్వాలి. అన్నం, కూరగాయ ముక్కలు మరీ మెత్తగా కాకుండా కొద్దిగా పొడిగా ఉండేలా చూసుకోవాలి. తర్వాత దీన్ని వెడల్పాటి బేసిన్‌లో వేసి పసుపు, ఉప్పు, మిరియాల పొడి, నిమ్మరసం, నూనె కలపాలి. పల్లీలు, మిగతా పోపు సామానుతో తాలింపు వేసుకుని అన్నంలో కలుపుకోవాలి. అంతే వెజిటబుల్ పులిహోర రెడీ.

నారాయణ పక్షి

ఇది సన్నగా చూడ్డానికి కొంగలా కనిపిస్తుంది. పంటలు పండే దగ్గర ఎక్కువగా ఉంటుంది. దీని శరీరం పైభాగం బూడిద రంగులోనూ, కింది భాగం తెల్లగా మెరిసినట్లు కనిపిస్తుంది. తల, మెడభాగం కూడా తెల్లగా ఉంటుంది. మెడ పొడవుగా, సన్నగా వంపు తిరిగి ఉంటుంది. తల మాత్రం చిన్నదే. ముక్కు బాకు ఆకారంలో మొనదేలి ఉంటుంది. దీని మెడ భాగం నుండి ఉదరం మీదుగా కిందికి చుక్కల గీత ఉంటుంది. అంతే కాకుండా తల వెనుక భాగంలో పొడుగ్గా సన్నటి తురాయి కనిపిస్తుంది. వీటి వల్ల ఇది నారాయణపక్షి అని గుర్తుపట్టొచ్చు. నీటిలో ఉన్నప్పుడే ఆహార సేకరణ చేస్తుంది. వీటి ఆహార సేకరణ చూస్తే గమ్మత్తుగా ఉంటుంది. తన పొడవాటి మెడను మరింత సాగదీసి సమీపంలోకి వచ్చిన చేపల్ని, కప్పల్ని ఇట్టే పట్టుకుని మింగేస్తుంది. అయితే ఎగిరేటప్పుడు మాత్రం మెడను శరీరానికి దగ్గరగా లాక్కుంటుంది. దీంతో మెడ కుదించుకుపోయినట్లు కనిపిస్తుంది. ఇది చెట్ల మధ్యలో గూడు కట్టుకుంటుంది. తడవకు మూడు నుండి ఆరు గుడ్లవరకు పెడుతుంది. ఇవి నీలం రంగు కలిసిన లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి.





నేర్చుకుందాం



బయటికెళ్లే దారేదీ...

ఫ్రెండ్స్...చూడండి పాపం... బయట ఉన్న డ్రాగన్ చక్కగా ఏదో ఆహారాన్ని తింటోంది. లోపలున్న దానికేమో బాగా ఆకలవుతోంది. దీనిక్కూడా దారి చూపిస్తే ఎంచక్కా పోయి తినేస్తుందట. మీరేమైనా బయటికి వెళ్లే మార్గం చూపించి సాయం చేస్తారా మరి.

కనిపెడదామా...!

బుజ్జాయిలూ... కింద కొన్ని ఆంగ్ల అక్షరాలు వున్నాయి. వాటి కిందే కొన్ని పదాలు కూడా ఉన్నాయి. ఆ పదాలు పైనున్న అక్షరాల్లో నిలువుగా, అడ్డంగా, వంకరగా ఎక్కడైనా వుండొచ్చు. వాటిని వెతికి సున్నా చుట్టండే!

Q	D	E	D	I	C	A	T	E	W	R	D	X	Z	G
G	W	Q	U	R	A	N	C	D	A	J	L	Q	F	Y
S	F	V	N	B	P	R	O	P	H	E	T	G	T	R
K	Y	H	B	M	P	E	N	C	I	L	E	N	R	L
Z	P	R	A	C	T	I	C	E	P	Y	A	P	E	X
M	E	M	O	R	I	S	E	W	C	T	C	M	S	T
C	N	P	S	E	V	T	N	F	I	Q	H	S	P	E
Q	S	X	N	V	F	U	T	R	L	B	K	L	E	A
J	Y	G	Z	I	Y	D	R	Z	M	P	H	Z	C	C
K	W	H	M	S	T	Y	A	F	H	A	D	I	T	H
C	S	T	W	E	B	X	T	J	V	P	D	X	B	E
Z	P	K	N	O	W	L	E	D	G	E	V	N	Z	R
N	T	P	T	F	K	T	L	E	A	R	N	S	C	N

ఇంతకీ ఆ పదాలేవంటే...			
	Teacher	Study	Dedicate
	Respect	Learn	Revise
	Pencil	Practice	pen
	ilm	Teach	Memorise
	Paper	concentrate	Knowledge

నాలుగుతో రెండు

పిల్లలూ... బాక్స్ పక్కన నాలుగు అగ్గి పుల్లలు కనిపిస్తున్నాయి కదా. వాటితో ఈ చతురస్రాన్ని రెండు భాగాలుగా చేయాలి. అయితే రెండు భాగాలు సమానంగా రావాలి. అలాగని పుల్లలు నిలువుగానో, అడ్డంగానో వరుసగా పెట్టకూడదు. ప్రయత్నించండి మరి.



రంగులేద్దామా...!

చిన్నారులూ...కిందున్న గళ్లలో ఓ బొమ్మ దాగుంది. ఇక్కడున్న • గుర్తులో పసుపు రంగు, • • గుర్తులో నలుపురంగు వేయండి. అప్పుడు అందులో దాగున్నదేంటో తెలుస్తుంది.



వా... (
నాకు
బాలీవుడ్ హీరో
అవ్వాలని
ఉంది.

8 తేడాలు ఎక్కడ?

హేయ్... ఇక్కడున్న రెండు బొమ్మలు చూడ్డానికి ఒకేలా వున్నాయి. కానీ వాటిలో ఎనిమిది తేడాలున్నాయి. అవి ఏంటో కనిపెట్టి చెప్పండే.





చతురస్రాలెన్ని?

నేస్తాలూ... పైన ఓ చతురస్రం ఉంది చూశారుగా. దాన్ని తొమ్మిది భాగాలుగా విడగొట్టాం. అయితే అందులో మొత్తం ఎన్ని చతురస్రాలున్నాయో చెప్పండే!



తేడాలు ఎక్కడ?: 1. మబ్బులు, 2. ఎడమవైపున్న పక్షులు, 3. యాపిల్ పండ్లు, 4. కిటికీ, 5. పిగ్గీ వేసుకున్న నిక్కర్ పట్టీలు, 6. పిగ్గీ నోరు, 7. పిగ్గీ తోక, 8. కిందున్న పూలు. **చతురస్రాలెన్ని?**: 14.

మాటల కోట - 46

రూపకల్పన : కర్లపాలెం



నిలువు :

2. పైరవీలోని సూర్యుడు (2)
3. చెదిరిపోయిన దేవత (3)
4. శరీరము (3)
5. కాలం కలిసిరాకపోతే తాడే ఇదయి కరుస్తుందంటారు (2)
6. సునామీ, భూకంపాలతో వణికిపోతున్న దేశం (3)
8. తల (3)
9. వికటకవి ఇంటిపేరు (3)
11. సేన (2)
13. దండకంలో పూలమాల (2)
15. లఘువు కాదు.. టీచర్ గారు. కింది నుండి పైకి చూడండి (3)
16. కవి సృష్టించేది (3)
19. తెలుగుదేశం పార్టీ మూడక్షరాల్లో (3)
20. అటునుండి విను! (2)
21. అటవి (3)
23. దాక్కో (2)
24. దివాణంలోని మంత్రి (3)
27. వంకర (3)
29. ఆవల చూడు చేపలను పట్టే సాధనం దొరుకుతుంది (2)
30. ఇంకా నయంలో రెండవ పదం. కిందినుండి పైకి (2)

అడ్డం :

1. మన దేశం (3)
4. రక్షించు (3)
7. విదేశానికి చెందినవి (5)
10. మనకే కాదు పద్యానికీ ఉంటుంది... నడిచేదానికి (2)
12. వాన, సంవత్సరం (3)
13. తిరగబడిన శబ్దం (2)
14. గ్రాంథికంలో 'చెప్పు' (3)
16. సముద్రం (3)
17. తినబోతూ అడగరానిది (2)
18. నుయ్యి (2)
19. తెలుగును ఇలాగునూ అనవచ్చు (3)
22. తనకు సంబంధించినది (3)
25. 'దేవిడీ'లో దేవేరి (2)
26. పెద్ద కుండ (3)
28. తిరగబడిన మాట (2)
29. కాళ్లకూరి నారాయణరావు ప్రసిద్ధ నాటకము (5)
31. కరవాలములో తోక (3)
32. అతిగా పొగిడే వాడితో 'ఈ చెట్టు ఎక్కించవద్దు' అని అంటాం (3)

మాటలకోట - 45 జవాబు

1 ప	ట్టు		2 క	లం		3 వి	4 కీ	
చ్ఛ		5 చె	ప్ప		6 తా		7 ర్తి	8 మూ
డి		ల్లి		9 మే	ళం			త
	10 పే		11 త	న		12 చి		
13 కో	ట		14 రా	క		15 రు	బ్బు	
		16 గో	జు		17 కో			18 మి
19 ఉ		రు		20 వే	డి		21 లె	స్స
22 గా	23 డి		24 ఓ	టు		25 చె		మ్మ
26 ది	వా	లా			27 సా	వి	త్రి	

మూడు నాణేలు

వెంకటాపురంలో రామయ్య, రాధమ్మ దంపతులు నివసిస్తున్నారు. రామయ్య చిల్లర సరుకులు అమ్ముతూ గ్రామంలో మంచిపేరు తెచ్చుకున్నాడు. వారికి పెళ్లయిన పదేళ్లకు గోపి పుట్టాడు. లేక లేక పుట్టిన బిడ్డ కావడంతో వారు అతి గారాబం చేశారు. గోపి అల్లరి చిల్లరిగా తిరుగుతూ రోజుకో తగాదా ఇంటిమీదకి తెస్తుంటాడు. రాధమ్మ వాళ్లకి ఎలాగో సర్దిచెప్పి పంపుతుంటుంది. గోపిని ఏమీ అనేది కాదు. దాంతో గోపి సోమరిగా, మొద్దులా తయారయ్యాడు. చదువుకునే వయసు వచ్చిందని స్కూల్‌కి పంపితే స్కూల్లో పిల్లల్ని కొడుతూ అల్లరి చేసేవాడు. టీచర్లు మందలించినా లెక్క చేసేవాడు కాదు. అంతే కాదు ఇంట్లో ఎవరికీ తెలియకుండా డబ్బులు తీసుకెళ్లి కొనుక్కు తింటుంటాడు. రామయ్య ఉదయమనగా కొట్టుకు వెళ్తే రాత్రికి ఎప్పుడో ఇంటికి చేరతాడు. రామయ్యకు కొడుకు అల్లరి పనుల గురించి తెలీదు. రాధమ్మ కూడా భర్త బాధపడతాడని చెప్పేది కాదు. దాంతో గోపి ఆడింది ఆట, పాడింది పాట. చదువు అబ్బలేదు. ఏ పనీ చేయడు. ఖర్చులకి డబ్బులు కావాలంటే తల్లినే అడుగుతాడు. ఇవ్వకపోతే రామయ్య జేబులో నుండి చెప్పకుండా తీసుకెళ్లి పోతాడు. ఒకరోజు ఉదయం తన జేబులో నుండి గోపి డబ్బులు తీస్తుంటే రామయ్య చూశాడు. దొంగతనంగా డబ్బులు తీస్తున్న గోపి చెయ్యి పట్టుకుని "ఏరా నీ ఇంట్లో నువ్వే దొంగతనం చేస్తున్నావా?" అన్నాడు కోపంగా.

"నా డబ్బు నేను తీస్తే అది దొంగతనం ఎలా అవుతుంది?" అని తలబిరుసుగా సమాధానం చెప్పాడు.

"ఒరేయ్! ఆ డబ్బు నేను కష్టపడి సంపాదించింది. నీకు డబ్బు కావాలంటే నన్నడగాలి లేదా మీ అమ్మని అడగాలి. అంతేగానీ ఇలా దొంగతనం చెయ్యడం తప్పు" అన్నాడు.

"అదంతా నాకు తెలీదు. నాకు డబ్బు అవసరం. తీసుకున్నాను" అన్నాడు గోపి.

"డబ్బుంది కదాని ఇష్టం వచ్చినట్టు ఖర్చుపెట్టడం కాదురా! కష్టపడి సంపాదిస్తే దాని విలువ తెలుస్తుంది"

"అబ్బో! డబ్బు సంపాదించడం అంత కష్టమా?" అన్నాడు మొండిగా.

"సంపాదించి తీసుకురా. అప్పుడు తెలుస్తుంది కష్టం విలువ!" అన్నాడు.

"అలాగే! రేపే సంపాదించి నేనేంటో తెలియజేస్తాను" అని వెళ్లాడు. మర్నాడు ఊరంతా బలాదూర్ తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చాడు.

రాధమ్మ గోపికి అన్నం పెట్టింది. మూడు రూపాయలు ఇస్తేనే కానీ అన్నం తిననని మొండికేశాడు. రాధమ్మ గోపికి మూడు రూపాయి నాణేలు ఇచ్చింది.

సుష్టుగా భోంచేసి పడుకుని నిద్రపోయాడు. రాత్రికి ఇంటికొచ్చిన రామయ్యతో "నాన్నా! ఇవిగో నా కష్టార్జితం మూడు రూపాయలు" అని తల్లి ఇచ్చిన మూడు నాణేలు తండ్రి చేతిలో పెట్టాడు.

రామయ్య వాటిని మండుతున్న పొయ్యిలో పడేశాడు. గోపి మాట్లాడకుండా వెళ్లాడు. గోపికి ఎలాగైనా డబ్బు సంపాదించాలన్న పట్టుదల పెరిగింది. పనికోసం తిరిగాడు. వెల్డింగ్ షాపులో పని దొరికింది. సాయంత్రం దాకా కష్టపడి పనిచేశాడు. షాపు యజమాని మూడు రూపాయలిచ్చాడు. వాటిని తీసుకుని ఆనందంగా ఇంటికి వచ్చాడు. పగలంతా పని చేయడం వల్ల ఒళ్లంతా నొప్పిగా ఉండడంతో స్నానం చేశాడు. రాధమ్మ పెట్టిన అన్నం తిన్నాడు. తండ్రి ఎప్పుడొస్తాడా అని ఎదురు చూడసాగాడు. రాధమ్మ పడుకొమ్మని చెప్పినా "నాన్న వచ్చాక పడుకుంటానమ్మా! ఈ రోజు నాకు చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే కష్టపడి డబ్బు సంపాదించాను. కష్టపడడంలో ఉండే ఆనందాన్ని ఇవాళ తెలుసుకున్నాను" అన్నాడు.

రామయ్య అప్పడే ఇంట్లోకి అడుగుపెట్టాడు. గోపి ఎదురెళ్లి సంతోషంతో "నాన్నా! ఇదిగో నేను కష్టపడి సంపాదించిన డబ్బు" అని తండ్రి చేతిలో పెట్టాడు. రామయ్య క్రితం రోజులాగే వాటిని కూడా పొయ్యిలో వేశాడు.

గోపి ఒక్కంగలో వెళ్లి మండుతున్న పొయ్యిలో నుండి నాణేలు బయటికి తీశాడు.

రామయ్య చిరునవ్వుతో "చూశావా గోపి! కష్టపడిన దానికి ఉన్న విలువ. నిన్న ఇదే పని నేను చేస్తే మాట్లాడకుండా వెళ్లావు. అంటే అవి నీ కష్టార్జితం కాదు కాబట్టి. ఇవాళ నువ్వు కష్టపడి సంపాదించావు. అందుకే నీకు వాటి విలువ తెలిసింది. అంతే కాదు కష్టపడి సంపాదించానన్న ఆనందం నీ ముఖంలో కనపడుతోంది" అన్నాడు.

"అవును నాన్నా! కష్టపడడంలో ఉన్న నిజమైన ఆనందం, తృప్తి ఇప్పడే తెలుసుకున్నాను" అన్నాడు.

కొడుకులో వచ్చిన మార్పు చూసి ఆ దంపతులు సంతోషించారు.

- సి.హెచ్. వి.ఎస్. బ్రహ్మానందరావు



ఆట కాదు ఆర్ట్

'తినే వాటితో ఆటలొద్దు' అని పెద్దవాళ్లు కాస్త సీరియస్‌గానే చెప్తారు. మనం కూడా అంతే సీరియస్‌గా ఫాలో అయిపోతుంటాం. కానీ అప్పుడప్పుడు వాళ్లు చూడకుండా ఆడుతుంటాం కూడా. ఏవైనా పళ్లు కనిపించాయనుకోండి. ఎగరేసి పట్టుకుంటాం. వేరుశనగపప్పు, బఠాణీలు పైకి ఎగరేసి నోటితో పట్టుకోవాలని చూస్తాం. సరిగ్గా అప్పడే పెద్దవాళ్ల కళ్లల్లో పడ్డామా! అంతే సంగతులు. క్లాసు పీకుతారు. కానీ ఇక్కడ ఇవాళ కనిపిస్తున్న జంతువుల బొమ్మలు చూడండి. అన్నీ కూరగాయలతో చేసినవే! సిమ్లా మిర్చ్ గొడుగు వేసుకుని వయ్యారంగా నడిచే మ్యాంగో కుక్కపిల్ల, చిలకడ దుంపల ఆక్టోపస్, బీన్స్ తూనీగ, క్యారెట్ తేలు, బీన్స్ మిడత, చీమ, మిర్చి మనుషులు, వంకాయ్ షార్క్, మకరందాన్ని ఆస్వాదించే వంకాయ్ పక్షి, భయపెట్టే కీరా అస్థిపంజరం...అన్నీ ఆకట్టుకుంటాయి. వీటిని చేసిన ఘనత మాత్రం బ్రెజిల్ వాసి 'వానెస్సా దువాలిబ్'కే దక్కుతుంది. ఈమెకు కూరగాయలతో చిత్రవిచిత్ర ఆకారాలు సృష్టించడమన్నా... వాటిని ఫొటోలు తీయడమన్నా ఎంతో ఆసక్తి. అయినా ఆ విషయం మీకు ప్రత్యేకంగా చెప్పాలా! చూస్తుంటేనే తెలుస్తోందికదా!!